కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 27, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత పనులు పూర్తి చేయాలి




2లో...

## అన్నదాతలను ముంచుతున్న

# అకాల వర్షం

భారీ వర్షంతో జిల్లాలో రైతులకు తీవ్ర నష్టం

రోడ్లపై తడిసిన ధాన్యపు రాసులు

లబోదిబోమంటున్న రైతులు

నష్టం లెక్కల్లో నిమగ్నమైన అధికారులు

10 వేల ఎకరాలకు పైగా నష్టం అంచనా



2 లో..

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రైతన్నలకు కంటిమీద కునుకు ఉండడం లేదు..అకాల వర్షాలు నిలువున ముంచుతున్నాయి. లక్షలాది రూపాయల పెట్టుబడితో సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటూ కన్నీరు కారుస్తున్నారు. గత నాలుగు రోజులుగా అకాల వర్షాలతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు దాన్యాన్ని రోడ్లపై, కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా పోశారు. వరి కోసిన తరువాత దాన్యాన్ని నేరుగా ఆరబెట్టడానికి రోడ్లపై పోస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ అకాల వర్షానికి రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారు.

2లో...

## రైతులు ఆందోళన చెందవద్దు

ప్రభుత్వం అండగా ఉంటుంది

జిల్లాలోని పరిస్థితులపై కలెక్టర్, ఎస్పీలతో ఆరా

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలపై రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జిల్లా అధికారులతో సమీక్షించారు.

2లో...

## మహిళలకు ఆర్థిక..

# భరోసా

'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్'

ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన పథకం

ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** మహిళల్లో ఎక్కువగా చిన్న, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు ఉంటారు. వీరి ఆలోచన విధానం ఎలా ఉంటుంది అంటే సంపాదించిన రూపాయిలో పిల్లల భవిష్యత్తుకోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని ఆలోచిస్తూ ఉంటారు. వారి ఆలోచన వారి పిల్లల భవిష్యత్తు కోసం మాత్రమే అందుకే మహిళలు ఎక్కువగా చిట్టీలు కట్టడం వంటివి పల్లె ప్రాంతాల్లో ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ వీరికి ప్రభుత్వం అందించే పథకాల గురించి సరైన అవగాహన లేక పోవడంతో

2లో...



## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

వరి ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

2 లో..




## 1.28కోట్లతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి

మంత్రి గంగుల కమలాకర్



# అన్నదాతలను ముంచుతున్న అకాల వర్షాలు

మొదటి పేజి తురువాయి..

గత నాలుగైదు సంవత్సరాలలో ఇలాంటి అకాల వర్షాన్ని తాను చూడలేదని ఓ వ్యవసాయ అధికారి పెర్కోనడం గమనార్హాం. వడగండ్ల వానకు వరిపైరు నెలకొరగగా వడ్లు రాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు తమ వరికోతలు పూర్తి కావడంతో దాన్యాన్ని రోడ్లపై పోయగా వర్షం దాటికి తడిసి ముద్దవ్వగా నీటిలో చాల కొట్టుకుపోయింది. వడగండ్ల వాన భీభత్సానికి రైతులకు అపార నష్టం జరిగింది. జిల్లా కేంద్రంలో సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కురిసిన వర్షానికి పాతబస్టాండ్ ప్రాంతమంత జలమయంగా మారింది. అలాగే జిల్లాలోని గంభీరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, బోయినపల్లి, తంగళపల్లి, వేములవాడ మండలాల పరిధిలోని చాల గ్రామాలలో వడగండ్ల వర్షం కురిసింది. కోతకు సిద్దంగా ఉన్న వరి పంటలు నెలకొరిగి దాన్యం రాలిపోయింది. దాన్యం కొనుగోల్లలో ప్రభుత్వం జాప్యం చేయడంతో వరి కుప్పల పరిస్థితి దారుణంగా తయారైందని రైతులు ఆరోపిస్తున్నారు. మరోవైపు భారీ అకాల వర్షంతో వ్యవసాయ అధికారులు పంట నష్టం లెక్కల్లో నిమగ్నమయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పలు గ్రామాలలో పంట నష్టాన్ని పరిశీలించారు. చాల గ్రామాల్లో అకాల వర్షం



కురియడంతో పంట నష్టానికి సంబందించి వివరాలు రావడంలో ఆలస్యం జరుగుతోంది. సుమారు పది వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగి ఉంటుందన్న అంచనాకు వస్తున్నారు. మరో రెండు మూడు రోజుల పాటు అకాల వర్షాలు పడుతాయని వాతవరణ అధికారులు పెర్కోంటుండడంతో రైతులు భయపడుతున్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

మొదటి పేజి తురువాయి..

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి జిల్లాలోని పరిస్థితులపై వివరాలు తీసుకున్నారు. అనుకోకుండ కురిసిన ఈ అకాల వర్షాల వలన నష్టపోయిన జిల్లా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. జిల్లా అధికారయంత్రాంగంమంత క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండలన్నారు. జిల్లా అధికారులతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులందరు రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. జడ్పీటిసి, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు ప్రతి ఒక్కరు తమతమ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా ఉండలన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు భరోసా ఇవ్వాలని మంత్రి సూచించారు.

# మహిళలకు ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

వాటిని ఉపయోగించుకోవడంలో గ్రామీణ ప్రాంత మహిళలు వెనుకబాటులో ఉంటారు. అలాంటివారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో మహిళల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. చిన్నమొత్తాల పొదుపు పథకంలో మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఆలోచనతో కేంద్రం 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్' తీసుకొచ్చింది. ఈనెల 1న ప్రారంభమైన ఈపథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

**నగదు విత్ డ్రా..**

ఖాతా ప్రారంభించిన సంవత్సరం తర్వాత 40శాతం వరకు నగదు ఉపసంహరణ చేసుకునే సౌకర్యం ఉంది. ఖాతాదారు మరణించినప్పుడు లేదా ఇతర వ్యాధులతో బాధపడుతుంటే ఖాతా మూసివేసుకునే వెసులుబాటు కల్పించారు. దీనికి 7.5శాతం వడ్డీతో నగదు చెల్లిస్తారు. ఖాతా తెరిచిన నాటి నుంచి ఆరునెలల తర్వాత ఏ రోజైనా రద్దు చేసుకోవచ్చు. అప్పటివరకు ఖాతాలో జమచేసిన నగదుకు చెల్లించే వడ్డీరేటులో 2శాతం తక్కువగా లెక్కించి ఇస్తారు.

**రెండేళ్లపాటే అమలులో పథకం..**

ఈపథకం రెండేళ్లపాటు అంటే 2025మార్చి వరకు అందుబాటులో ఉంటుంది. ఈలోగా పథకంలో చేరి మహిళలు లబ్ధి పొందవచ్చు. దేశంలోని మహిళలు, బాలికలు ఈ పథకంలో చేరి రెండు లక్షల రూపాయల వరకు డిపాజిట్ చేసి దానిపై ఎక్కువ వడ్డీ పొందవచ్చు.

**ఈ ఖాతాను ఎవరు తెరవొచ్చు..?**

మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు స్వయంగాగానీ, మైనర్ బాలిక తరపున సంరక్షురాలిగా ఖాతాను తెరవచ్చు. ఒకరిపేరున ఒక ఖాతా మాత్రమే తెరవబడుతుంది.

**అవగాహన కల్పిస్తున్నాం..**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తున్నామని పోస్టల్ అధికారులు చెబుతున్నారు. మహిళలు, బాలికలు ఆర్థికంగా ఎదగడానికి తీసుకొచ్చిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 1.28కోట్లతో సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

మొదటి పేజి తురువాయి..




**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ ఎమ్మెల్యేగా 3 సార్లు గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆందుకోసం వేలాది కోట్ల రూపాయాలు తీసుకువచ్చి కరీంనగర్ రూపు రేఖలు మార్చామన్నారు. బుధవారం కరీంనగర్ నగరపాలక సంస్థ 30 డివిజన్ మారుతీ నగర్‌లో 1 కోటి 28 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. పనులను త్వరిత గతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ ఎన్కిలకు సమయం ఆసన్నమవుతోందని, ఎన్నికల వేళ తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు, తెలంగాణ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలోకి వస్తున్నాయన్నారు. వారిని నమ్మితే ఇక్కడి సంపదను దోచుకుని వెళ్లి తెలంగాణను, ఆంధ్రాలో కలుపుతారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ చేతులను బలోపేతం చేసి, పిల్లల భవిష్యత్తును కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ నేతికుంట యాదయ్య, నాంపల్లి శ్రీనివాస్, తోటరాములు కోల సంపత్‌రెడ్డి, డిష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, జెడ్పిటిసి ఇవో రామానుజచార్యులు, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు చీటి వెంకట్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానాలు తెలియజేశారు. అధికారులు ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జగిత్యాల జిల్లాలను ప్రగతి పథంలో ఉంచాలని అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి దరి చేరాలని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్లో ఉన్న ప్రతి పనిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారులు విధులలో గాని ప్రభుత్వపనిలో గాని అలసత్వం ప్రదర్శించవద్దని అన్నారు. అకాల వర్షాలతో వరిధాన్యం మొక్కజొన్న, మామిడి, నువ్వు తదితర పంటలు నేలరాలాయని అన్నారు. అధికారులు వాటికి సంబంధించిన వివరాలు సేకరించాలని, అంతే కాకుండా వరిధాన్యం కేంద్రాలను త్వరగా ప్రారంభించి కోనుగోలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులకు గురిచేస్తే ఆ రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ కొందరు తప్పిదం చేత ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అలాంటివి రాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు ఎవరైనా విదుల్లో గాని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో గాని నిర్లక్ష్యం వ్యవహరించినట్లయితే అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ సంబంధించి నీటి సరఫరా సరిగా జరగడం లేదని పైపులైన్లు లీక్ కావడం చేత నీరు వృథాగా పోతుందని అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పేర్తున్నాడని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారుల అలసత్వంతో ప్రజలలో ప్రజాప్రతినిధుల గౌరవం పోతుందని అలా చేయడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయడంతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని శాఖల అధికారులు సంక్షేమ పథకాలు వినియోగంలో విఫలమవుతున్నారని కొన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టడం సరికాదని సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని, ఎంతగానో కృషి చేస్తున్నాడని దానికనుగుణంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకెళితే ఏదైనా సాధించవచ్చు అని ప్రతి శాఖలో సంక్షేమ పథకాలు 100 శాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం భారతదేశంలోని మహిళల అభ్యున్నతి కొరకు, మహిళా సాధికారత సాధించుటకు గాను దేశవ్యాప్తంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంట్‌లో మహిళా బిల్‌ను ప్రవేశపెట్టాలని మార్చి 10వ తేది 2023 రోజున పెద్ద ఎత్తున దేశ రాజధాని డిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో 29 రాష్ట్రాల మహిళలతో నిరాహారదీక్ష చేపట్టినందున మహిళల అభ్యున్నతి పట్ల వారు చేస్తున్న కృషి, అంకితభావానికి జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ పక్షాన కవితకు మద్దతుగా మహిళల ప్రజాప్రతినిధులు అందరూ ఏకగ్రీవంగా జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నందు అలాగే పిఎం నరేంద్రమోడీ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని తీర్మానం చేశారు. డా. బీమ్‌రావు అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత సేవలను భావితరాలకు స్ఫూర్తి కలగాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పంతో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ గారి విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నందు హుస్సేన్‌సాగర్ తీరంలో విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా పరిషత్ తరుపున కొప్పుల ఈశ్వర్‌ను ఘనంగా సన్మానించి, జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నందు తీర్మానం ప్రవేశపెట్టారు. తెలంగాణ అంబేద్కర్ సిఎం కెసిఆర్‌అని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి అంబేద్కర్ మీద గౌరవం, చిత్తశుద్ధి ఉంటే నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరుపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు జిల్లా స్థాయి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్ధేశిత పనులు పూర్తి చేయాలి

**- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్**

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటరు జాబితాలో ఎఫ్ఎల్‌సి, పీఈటి తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహణ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీకృత కలెక్టరేట్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ ఓటర్ల జాబితాపై పలు సూచనలు చేశారు. ప్రతి శనివారం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమీషన్ సూచనలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 10వేల ఓట్లకు పైగా తొలగించినందున మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో సింగరేణి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ కె.నర్సింహ మూర్తి, ఎన్నికల డిటి.ప్రవీణ్ తదితరులున్నారు.



# ఘనంగా వేదవ్యాస పాఠశాల 13వ వార్షికోత్సవం






**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండలంలోని వేదవ్యాస పాఠశాల 13 వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బు బుచ్చి రెడ్డిలు హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ విద్యార్థులకు విద్యా దశ నుండే క్రమశిక్షణతో పాటు సమాజంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో పాఠశా లలను స్థాపించి అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినంద నీయం అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి,తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రోత్స హించాలన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను తమ పిల్లలకు తెలియజేయాలని తమ పాఠశాలలో పిల్లల పట్ల శ్రద్ధ వహించి విద్యను పిల్లలకు అభ్యసించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాలికలు,బాలురు ప్రదర్శించిన సాంస్కృంతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచి చేపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ జూపాక పోచమ్మ, సరస్వతి హై స్కూల్ కరెస్పాండెంట్ సబ్బని ప్రసాద్,కాల్వశ్రీరాంపూర్ సీనియర్ పాత్రికేయులు చంద్రమౌళి, గుడ్ షెఫర్డ్ స్కూల్ మేనేజర్ శ్రీనివాస్, డైరెక్టర్ లు దివాకర్, సదయ్య, ఉపాధ్యాయులు సౌమ్య ,అర్చన, శ్రీలేఖ, సంధ్య, స్వాతి, రమ్యశ్రీ, లావణ్య, జమున, శ్వేత, స్వరూప, చిరు అశోక్, బ్లూటూత్ బద్రి రమేష్, ప్రశాంత్, అను, శ్యామ్, నిశాంత్, మహేష్, తదితరుల పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జూలపల్లి ఎంపీడీవో పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా పరిషత్ సీఈవో,కలెక్టర్ లకు ఫిర్యాదు చేసిన మహిళా ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షురాలు అమరగాని మమతాప్రదీప్ కుమార్**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** జూలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజాప్రతినిధులు పట్ల అగౌరవంగా ప్రవర్తి స్తున్నారని ఆయన తీరుపై విచారణ జరిపి శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షురాలు అమరగాని మహతాప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆమె జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి,జిల్లా కలెక్టర్‌లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎంపీడీవో ఇక్కడ బాధ్య తలు చేపట్టిన నాటి నుండి మహిళా ప్రజా ప్రతి నిధులకు గౌరవం ఇవ్వ కుండా అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని,తన తీరు మార్చుకోవాలని ఎంపీపీ ద్వారా ఎన్నిసార్లు చెప్పినా మార్పు లేదన్నారు. ఎంపీడీవోకు ప్రభుత్వం ద్వారా వాహనం(కారు)ను కేటాయించి ప్రభుత్వం అద్దె చెల్లిస్తుండగా కిరాయి(అద్దె) (కమర్షియల్ ప్లేట్) వాహనాన్ని పెట్టుకోవాల్సిన ఎంపీడీవో తన అధికారాన్ని ఉపయోగించి సమీప బంధువు పేరు మీద ఉన్న స్వంత వాహనాన్ని పెట్టుకుని ప్రభుత్వం నుండి అద్దె తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాను దోచుకుంటున్నారు. రోడ్డు రవానా నిబంధనలు ఉల్లంఘించి కిరాయి తీసుకున్నప్పుడు టాక్స్ ప్లేట్ వాహనాన్ని వాడవలసి ఉండగా చట్టవిరుద్ధంగా ఓన్ ప్లేట్ వాహనాన్ని వినియోగిస్తూ అక్రమాలకు పాలడుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా అక్రమాలకు పాల్పడుతున్న ఎంపీడీవో పైన శాఖ పరమైన విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడే అధికారులకు కనువిప్పు కలిగేలా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన వస్తుంది.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రైతులు మధ్య దళిరులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం జూలపల్లి మండలం పెద్దాపూర్ ఎలిగేడు మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ధూళికట్ట ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దారి మాట్లాడుతూ వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడ్డ వడగళ్ల వానతో రైతులు తీవ్ర నష్టపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుంది అన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో 1650 మద్దతు ధర పొందేందుకు రైతులు వడ్లను శుభ్రం చేసి వరి కొనుగోలు కేంద్రాల్లో తీసుకురావాలని సూచించారు. తూకము ఎక్కువ వేసి రైతులను మోసం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,కూసుమట్ల రమాదేవి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచులు మాడకొండల్‌రెడ్డి,గొల్లే కావేరి భూమేష్,గోపువిజేందర్‌రెడ్డి,భారతి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సేని సుధాకర్‌రావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలతో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన బిజెపి శ్రేణులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** జూలపల్లి మండలాల్లో ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్,జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడం జరిగినది.నాయకులు మాట్లాడుతూ ఇటీవల కుర్చిన ఆకాల వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా మొత్తంలో వరి, మొక్కజొన్న ,మిర్చి అలాగే ఇతర కూరగాయాల పంటలు అధికంగా దెబ్బతిని రైతులు నష్టపోవడం జరిగినది. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన బుధవారం తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసి ఉంటే నష్టపోయిన ప్రతి రైతుకు కూడా లబ్ది జరుగును అని అన్నారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని నష్టపోయిన ప్రతి వరి మొక్కజొన్న మిర్చి ఇతర పంటలకు సంబంధించిన రైతుల అందరికీ ఎకరాకి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని భారతీయ జనతాపార్టీ పక్షాన మేము హెచ్చరిస్తున్నామని అన్నారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనాత్మక కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,తంగెడ రాజేశ్వరరావు,కొమ్మ ఐలయ్య, అమరగాని ప్రదీప్‌కుమార్,కొప్పుల మహేష్,మల్లెత్తుల ఆంజనేయులు,కందుల సదానందం,ఎర్రోళ్ల శ్రీకాంత్,పలువురు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ప్రమాదవశాత్తు కాలుజారి కుంట నీటిలో పడి వృద్ధుడి మృతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన దానబోయిన రాములు (80) అను వృద్ధుడు మలమూత్ర విసర్జన నిమిత్తం ప్రమాదవశాత్తు చిన్న ముల్కనూర్ గ్రామంలోని రుద్రుకుంట నీటిలో కాలుజారి పడి చనిపోయినట్లు పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. వీరి కథనం ప్రకారం ఇంటి నుండి సోమవారం మద్యాహ్నం మూడు గంటల సమయంలో బయలుదేరిన మృతుడు రాములు తెల్లవారి మంగళవారం రోజున కుంట నీటిలో శవమై తేలాడని, మలమూత్ర విసర్జన సమయంలో గాలివాన వీయడంతో కాలు జారి అదే కుంట నీటిలో పడి మృతి చెంది ఉంటాడని అంటున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు.



## గొర్రెల మందపై కుక్కల దాడి ఆరు గొర్రెల మృతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో బుధవారం ఉదయం కాల్వ మల్లయ్యకు చెందిన గొర్రెల మందపై కుక్కల దాడి చేయగా ఆరు గొర్రెలు చనిపోగా మూడు గొర్రెలకు తీవ్ర గాయాలు కావడంతో సర్పంచి గొల్లే కావేరి భూమేష్‌లు పశువైద్యాధికారి ఝాన్సీకి సమాచారం ఇవ్వగా గాయాలైన గొర్రెలకు వైద్యం అందించి చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అన్నారు. కుక్కల నివారణకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గంతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న పట్నాలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట సుల్తాన్‌పూర్, లాల పల్లి సర్పంచులు ఆర్సనపల్లి వెంకటేశ్వరరావు సింగిరెడ్డి, ఎల్లమ్మ, రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచి తిరుపతి గౌడ్, ఉపసర్పంచ్ హరీష్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగే వరకు అన్ని కార్మిక సంఘాలతో కార్మికుల సమస్యలపై యాజమాన్యం చర్చలు జరపాలని కోరుతూ ఆర్జీ 1 ఏరియా వర్క్ షాప్ యాక్టింగ్ హెచ్ఓడి డేవిడ్‌కు అన్ని కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ వినతి అందించిన వారిలో నాయకులు బలుసు రవి, శ్రీరాములు, నంది నారాయణ, మెండే శ్రీనివాస్, అశోక్, చక్రవర్తి, దేవులపల్లి రాజేందర్, బండారి మొగిలి, తుమ్మ గట్టయ్య తదితరులున్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

## మున్సిపల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 13అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీలను నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని మున్సిపల్ ఇంజనీర్‌ను ఆదేశించారు. జూన్ నెలలో రాబోవు వరా ్షకాలంను దృష్టిలో ఉంచుకొని అన్ని వార్డులో్ల దెబ్బతినన్న కల్వర్టులను ఈ మే నెలలోగా నూతనంగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్



చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏఓ శివ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆఫీస్ సిబ ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# సాగర్ మృతికి కారకులను శిక్షించాలి

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సాగర్ మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని దళిత బహుజన సంఘాల నాయకుడు డిమాండ్ చేశారు. సాగర్ మృతిపై విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసర ర్యాలీ చేపట్టి, తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ మృతి చెంది పదహారు రోజులు గడుస్తున్నా బాధిత కుటుంబానికి న్యాయం జరగడం లేదని ఆరోపించారు. అక్రమంగా మట్టి తరలించడానికి తీసుకువెళ్లి సాగర్ మృతికి కారణమైన ఏనుగు ఆదిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్కడే పనిచేస్తున్న జేసీబీ డ్రైవర్ జుంబర్తి ప్రవీణ్‌లను అదుపులోకి తీసుకొని విచారించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మృతుని తండ్రి పోతనిలింగయ్య, నాయకులు పేట భాస్కర్, మారంపల్లి రవీందర్, అభినవ్, రాజారాం, నరేష్, నర్సయ్య, చిన్నయ్య, శోభన్, రాజన్న, నాగరాజు, శేఖర్, నీలకంఠం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శంకరాచార్య రామానుజ జయంతి ఉత్సవాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాహ్మణ ఆర్థిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శంకరాచార్య, రామానుజ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఉదయం పుణ్యహావచనం, కళశ స్థాపన, జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. శంకరాచార్య, రామానుజ విగ్రహాలకు మహాన్యాసాపూర్వక రుద్రాభిషేకం బ్రహ్మణ సంఘ సభ్యులు నిర్వహించారు. సత్య అభయాంజనేయ దేవాలయంలో సంఘ గౌరవాధ్యక్షులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్‌కుమార్ ఆచార్య జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు లలితా సహస్ర నామాలతో పుష్పార్చన చేశారు. అనంతరం వేద పండితులు



మర్రిపెల్లి రంగాచారి, సంపత్‌కుమార్‌లు శంకరాచార్య, రామానుజుల వైశిష్ట్యాన్ని వివరిస్తూ వీరిద్దరూ అద్వైత, విశిష్ట అద్వైతనాన్ని వివరించారని మానవులంతా ఒక్కేటేనాని ధర్మ ఆచరణలో భాగంగా శివ పంచాక్షరి, నారాయణ అష్టాక్షర మంత్రాన్ని లోకానికి ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు భానుమూర్తి, స్వరాజ్, దివాకర్, ఫనీ ంద్రశర్మ, అరుణ్‌శర్మ, ప్రదీప్‌శర్మ, కిరణ్‌శర్మ, రాంచంద్రం, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి 51 జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ నాయకుడు పడాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి మండల ప్రజలకు రాబోయే రోజులు మరింత సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్ల వంశీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, గట్టుదుద్దెనపల్లి సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి, వేగురుపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు పడాల చక్రవర్తిగౌడ్, మందల సంపత్‌రెడ్డి, పెరుమాండ్ల గోవర్ధన్‌గౌడ్, చర్లపల్లి గోపాలు, బూరుగు రవీందర్‌గౌడ్, ఇట్టవేణి కుమార్, అభిలాష్, మడక సంపత్, ముత్యం సంపత్‌గౌడ్, నరసయ్యగౌడ్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా సుడా చైర్మన్ జివిఆర్

## రూ.20వేలు ఆర్థిక సాయం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సుంకు రాజారాం ఇటీవల మృతిచెందగా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం రాజారం బాధిత కుటుంబానికి రూ.20వేలు రూపాయలను ఆర్థిక సహాయం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు అందజేసినట్లు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎస్సీసెల్ అధ్యక్షుడు పారునంది కిషన్, గ్రామశాఖ అధ్యక్షుడు రామంచ ప్రవీణ్, సీనియర్ నాయకుడు కల్వల రవి పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కమిటికి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఆ కమిటీ సభ్యులను కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల కోర్టు నూతన భవనంలకు నిధులు మంజూరీ గురించి త్వరితగతిన ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్, ఉపాధ్యక్షులు కొంపల్లి సురేష్, కోశాధికారి చిలివేరి రాజశేఖర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఇజాజ్, సంగ విజయ్‌సాయి, వనతడుపుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడాకారుడిని అభినందించిన మహిళా శిశు శాఖ మంత్రి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రాంలోని చెందిన జాతీయ చదరంగం క్రీడాకారుడు తాటిపల్లి విశాల్‌ను బుధవారం హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగే 1 ఫాస్ట్ తెలంగాణ గురుకులం ఆల్ ఇండియా ఫిడే రేటింగ్ ఫిడే రేటింగ్ టోర్నమెంట్లో ఆడుతున్న విశాలను తెలంగాణ మహిళా శిశుశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. ఈ టోర్న మెంట్ లో మంచి ప్రతిభ సాధించాలని ఆమె విశాల్ ను ఆకాంక్షించారు.

# విద్యుత్ షాక్‌కు గుర్త్రె ఎద్దు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన గోస్కుల కొమురయ్య అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గ్రామ శివారులో కొమురయ్యకు ఉన్న వ్యవసాయ భూమిని దున్నేందుకు ఎద్దును తీసుకుపోయి దున్నిన అనంతరం మేయడం కోసం వదలగా, ఆ ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తింటుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి మృతి చెందింది. దీంతో ఆ రైతు కన్నీరు మున్నీరయ్యాడు. సుమారు ఎద్దు విలువ 70వేల రూపాయలు ఉంటుందని బోరున విలపిస్తూ చెప్పాడు. కాగా సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఆ స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా ఆ రైతు కోరాడు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




నిషేదిక ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ అయాజ్ అనా ్నరు. మున్సిపల్ కమీషనర్ అయాజ్ ఆదేశాల మేరకు కిరాణ దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీలు, ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మెప్మా సీఓ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఈనెల 28న ధూపదీప నైవేద్య అర్చక సంఘ సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 28న శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మహేంద్ర చార్య తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎడ్ల అంగడి ప్రాంతంలోని విద్యానగర్‌లో గల రామాలయం ప్రాంగణంలో జగిత్యాల జిల్లా మండల బాధ్యులతో ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అర్చకుల ఆలోచన మేరకు అవసరమున్న నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సమావేశం ఉంటుందని ఉదయం 9 గంటల వరకు అర్చకులు అందరూ సమావేశానికి హాజరుకావాలని కోరారు.దూపదీప నైవేద్య అర్చకుల జీతభత్యాలు పెంపుదల,1999



పిఆర్సీ కార్యాచరణపై చర్చించే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.సభ్యుల నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.సభ్యుల నిర్ణయం మేరకు ఇతర అంశాలపై చర్చించి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకొని ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ధూపదీప నైవేద్య అర్చకులు అందరూ హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, నాగరాజు, రమేష్,ఎడ్లపల్లి రాజశేఖర్ శర్మ, తిరునహరి సత్య నారాయణచార్యులు, దేశ్ముక్ ఫణీంద్ర శర్మ,అల్వాల ఆత్మా రాంశర్మ, మంత్ర రాజం శ్రీనివాస చార్యులు,శ్రీ పెరంబుదూరి శ్రీనయన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేటూరి ఆంజనేయ చార్య,సముద్రాల రంగాచార్య, మండల బాధ్యులతో నిర్వహించిన సమావేశ నిర్ణయం ప్రకారం అవసరమైతే ఇంకా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నందున అర్చకులు తప్పక ఈ సమావేశం రావాలని కోరారు.

## ఉద్యమకారులకు సర్కార్ పెద్దపీట

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పెద్దపీట వేసిన విష యాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గుర్తు చేశారు. మంగళవారం రాత్రి వరకు కొనసాగిన బిఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులను,జగిత్యాల నియోజ కవర్గంలోని ప్రజాప్రతినిధులను,బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతలు సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన తొలి,మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న టిబిసి జేఎసి అధ్యక్షుడు,సీనియర్ సిటిజన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌ను ఎమ్మెల్యే,జెడ్పి చైర్మన్‌లు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న వారికి బిఆర్ఎస్ పార్టీకి సేవలందిస్తున్న అందరికీ తగిన గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ చారిత్రక అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు గుర్తిస్తున్నారని, మహారాష్ట్రంలో కెసిఆర్‌కు బ్రహ్మరథం పట్టిన తీరును వివరిస్తూ,త్వరలోనే దేశమంతా అదే తీరు కన్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## డిఎస్పీ ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్పీ

**నర్సుభాయి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎస్పీ భాస్కర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



డిఎస్పీ ప్రకాష్ తల్లి నర్సుబాయి అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా బుధవారం జగిత్యాల ఎస్పీ భాస్కర్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఆమె స్వగ్రామమైన అదిలాబాద్ జిల్లా బోథ్‌లో అంత్యక్రియలకు జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హాజరై నర్సుబాయి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నర్సుబాయి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.నివాళులర్పించిన వారిలో మెట్‌పల్లి డిఎస్పీ రవీంధర్‌రెడ్డి,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నేలరాలిన మామిడి, వరిధాన్యం

**నష్టపరిహారం చెల్లించాలని భాజపా డిమాండ్**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో పలు గ్రామాలలో అకాల వర్షాలకు గాలులకు,నేల రాలిన మామిడి,వరి నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని భాజపా జగిత్యాల జిల్లా ఉపాద్యాక్షుడు రాజారాంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేషం బారాస ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన వడగళ్ల వాన గాలికి నష్టపోయిన ఎండపల్లి మండలం రాజారాంపల్లి కొత్తపేట పాత గూడూర్ మండలాల్లోని అనేక గ్రామాల్లో నేలరాలిన మామిడి వారి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని భాజపా ఉపాధ్యాక్షులు గాజుల మల్లేషం,కిసాన్ మోర్చా అధ్యక్షులు రావు హనుమంతరావు,దళిత మోర్చా అధ్యక్షులు న్యాతరి మల్లేషం,దళిత మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దుర్గం రమేష్,నరేష్, భీమయ్య, భూపతి పాల్గొన్నారు.

## జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ తల్లి నర్సుబాయి అనా రోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం అదిలా బాద్ జిల్లా బోథ్‌లో డిఎస్పీ ప్రకాష్‌ను,వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, ప్రగాఢ సాను భూతి తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.వెంట మాజీ కౌన్సిలర్ పులి రాము,కిష్టంపేట్ ఎంపిటిసి రమేష్, పెండం గంగాధర్,గోపి ఉన్నారు.



## సిఎం కెసిఆర్ పాలనలో పంట పొలాలు సమృద్ధిగా పండుతున్నాయి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నీటి కొరత లేకుండా సిఎం కెసిఆర్ పాలనలో పంట పొలాలు సమృద్ధిగా పండుతున్నాయి, రైతు సుభిక్షంగా జీవిస్తున్నాడాని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని రామరావుపల్లి గ్రామంలో కాకతీయ కాలువపై రూ.7కోట్ల 60లక్షల నిధులతో మరమ్మతు పనులకు కోరుట్ల ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక పంట పొలాలకు నీటి కొరత ఏర్పడలేదని, కాకతీయ కాలువల ద్వారా నీరు ఎల్లవేళలా అంది పంట పొలాలు బాగా పండుతున్నాయన్నారు. రైతు సంతోషమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారాని కెసిఆర్ రైతు పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, కోరుట్ల మండలాధ్యక్షుడు రాజేష్, సర్పంచ్ లక్ష్మి రమేష్, ఎంపిటిసి శంకర్, ఈఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం పంచాయతీ పరిధి కాజిపల్లి గ్రామానికి చెందిన వంగల మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 48వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో బుధవారం మాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి చేతుల మీదుగా చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగా తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాశి రమేష్, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, పోషాలు, లక్ష్మి శ్రీనివాస్, సంపత్, స్వరూప రాజ్‌కుమార్, నరేష్, నాయకులు ఉపేందర్, రవి, కొమురయ్య, ప్రసాద్, సంతోష్, నభీ, రూపేష్, కొమురయ్య, గట్టయ్య, సదానందం, రాజబాబు, రాజయ్య తదితరులున్నారు.

## ముత్తారం ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ మంథని వారి నిర్వహణలో ముత్తారం ఎఫ్‌పిఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్) ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాబార్డ్ డిడిఎం మనోహర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌పిఓ ముత్తారం ఈ యాసంగి వరి ధాన్యం కొనుగోలు జరపడం కోసం కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామాన్ని కేటాయించారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యంను ఈ కొనుగులో కేంద్రంలో విక్రయించి మద్ధతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు రేఖ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సీఈవో రజిత రవి, ముత్తారం ఎఫ్‌పిఓ చైర్మన్ గుజ్జ గోపాల రావు, డైరెక్టర్లు చింతిరెడ్డి బాపు రెడ్డి, బండ రాజిరెడ్డి, సీఈవో అమ్ము శ్రీనివాస్, ఏఈవో రమేష్, గూడెం సర్పంచ్ యెల్ల స్వామి, కిష్టంపేట గ్రామ రైతులు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

**-ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వయస్సుకు పరిమితం లేకుండా ఈ మధ్య గుండె జబ్బులతో ఎక్కువ మంది మృతి చెందుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని కార్యదర్శులకు, అంగన్‌వాడీ సిబ్బందికి సిపిఆర్ పై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి ఎలాల అంజిత్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేటలో పెద్ద చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు


మల్లాపూర్ - ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశానుసారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేటలోని పెద్ద చెరువును ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకట్ట ఎత్తు పెంచడం, మరమ్మత్తులు చేయడం, చెరువు కట్టకు లోపలి భాగంలో రాళ్ళు అడ్డకం వంటి తదితర అంశాలపై అంచనా వేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ దేవానంద్, ఏఈ రాకేష్, సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ సామ రవీంధర్, నాయకులు ఒస రాజరెడ్డి, దూలూరి ప్రభాకర్‌రెడ్డి, గడికొప్పుల దేవేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత పోస్టులు చేసిన వారిపై కాంగ్రెస్ ఫిర్యాదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబుపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ జనరల్ సెక్రటరి రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, మామిడి శేఖర్‌రెడ్డి, ఇప్పపెల్లి గణేష్‌గౌడ్, మొగిలి రాజేందర్, పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన చేపట్టాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో వరిధాన్యం కల్లాలను కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఒక బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేయని దుస్థితి ఏర్పడిందని వాపోయారు. కోరుట్ల ఎమ్మెల్యే గాని, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గాని రైతుల కష్టాలు, కన్నీళ్ళు పట్టించుకోకుండా పార్టీకి సంబంధించిన ప్లీనరీ వేడుకల్లో మునిగిపోయారాని ప్లీనరీ సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని మండిపడ్డారు. మ్యాచర్, తూర్పార పట్టిన వడ్లను కూడా ఒక బస్తా కొనుగోలు చేయలేదని బంగారు తెలంగాణ అనేది కల్వకుంట్ల కుటుంబానికి పరిమితం అయిందని రైతుల పరిస్థితి మాత్రం దుర్భరం అయిందన్నారు. వడగండ్ల వాన వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయని త్వరితగతిన ఎటువంటి ఆదనపు తూకం లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నియోజకవర్గ కా ంగ్రెస్ పార్టీ పక్షాన రైతు బాగు కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి గంగొని క్రాంతి కుమార్, డా.బెజ్జారపు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బండి ప్రశాంత్, దబ్బా రాజరెడ్డి, టప్పా రాజేశ్వర్, రాంప్రసాద్, మానాల రాజేష్, పిడుగు రాజరెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నసీర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇంటింటికి నీటిని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం చేపట్టిందని మిషన్ భగీరథ పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదని వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌కు మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పేరు పెట్టాలని రెండవ వార్డు కౌన్సిలర్ ఎమ్మెల్యేకు సూచించారు. అలాగే 13వ వార్డులో రేగుంట స్మశాన వాటిక అభివృద్ధిపై, అలాగే 6వ వార్డులో డ్రైనేజి మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్లు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు పదిరోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో 19 అంశాలు చర్చించి ఏకగ్రీవంగా కౌన్సిల్ తీర్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకో వాలని కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బుధవారం మండలం లోని రాఘవపేటలో పంట నష్టపోయిన రైతులను జువ్వాడి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన నత్తి రాము, నత్తి లక్ష్మణ్ రైతుల యొక్క వరిధాన్యాన్ని తొమ్మిది రోజుల క్రితం కల్లానికి తీసుకరాగా...తొమ్మిరోజులు గడిచిన ప్రభుత్వం అసమర్థత వల్ల త్వరితగతిన కొనుగోళ్ళు చేపట్టకపోవడంతో అకాల వర్షాలకు వరిధన్యాం 80 నుంచి 90 క్వింటాళ్ళ వరకు వరద ధాటికి కొట్టుకుపోవడం జరిగిందని తెలిపారు. ఎంతో కష్టపడి శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న పాట్లను చూసి ప్రభుత్వం బాధ్యత వహించి యుద్ద ప్రతిపాదికన నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ను డిమాండ్ చేశారు. అలాగే అకాల వర్షాల వల్ల నష్టపోయిన నువ్వు రైతులకు ఎకరాకు రూ.20వేలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళుతెరిచి ఎటువంటి సాకులు లేకుండా ధాన్యం కొనుగోల్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట సంతోష్, రమేష్, నత్తి శేఖర్, కొక్కు హరీష్, అడువ రమేష్, అకుల నడ్పిరెడ్డి, ఇప్ప లచ్చన్న, కెలెటి రమేష్, నసీర్, రైతులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు


వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన చాడ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో బుధవారం పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు పేకాట కేంద్రంపై దాడి చేసి 6గురు వ్యక్తులతో పాటు 79,050 నగదు, ఆరు మొబైల్స్‌తో పాటు మూడు బైకులను స్వాధీన పరచుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలి

**-నియోజకవర్గ బిజెపి ఇంచార్జి డా.జెఎన్.వెంకట్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, వీచిన భారీ గాల్పులకు పండించిన పొలాలు, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని నియోజకవర్గ బిజెపి ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ ప్రభుత్వాన్ను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో నష్టపోయిన పంటలను, అకాల వర్షానికి తడిచిన ధాన్యంను నియోజకవర్గ బిజెపి ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ సందర్శించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రైతులు 10రోజులు నుంచి కోతలు ప్రారంభించి ధాన్యంను మార్కెట్‌లో పోసి వారం రో జులు గడిచినా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇటీవల కురిసిన వర్షాంకు ధాన్యం పూర్తిగా వర్షపు నీటిలో కొట్టుకుపోయిందని మార్కెట్‌లో పోసిన ప్రతి గింజని తప్ప తాలు లేకుండా తడిచిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, ఎర్రలక్ష్మి, నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, రాఖీ పటేల్, లవంగ శివ, శక్తి కే ంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

# చేతి కొచ్చిన పంట ధ్వంసమైంది

- ప్రభుత్వం అండగా ఉండడం లేదు
- ఎకరానికి 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్




సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

చేతికొచ్చిన పంట తీవ్ర స్థాయిలో ధ్వంసం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తెలిపారు. బుదవారం జిల్లాలో అకాల వర్షానికి పంటలు నష్టపోయిన పలు గ్రామాలలో ఆయన పర్యటించి రైతులతో మాట్లాడి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయని దీంతో పంటలు నష్ట పోవడంతో రైతులు కన్నీరు పెడుతున్న ప్రభుత్వం ఏ మాత్రం అండగా ఉండడం లేదని విమర్శించారు. అకాల వర్షానికి జిల్లాలో చాల గ్రామాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత పక్షం రోజులుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంబించక పోవడం మూలంగానే ఈ పరిస్థితి నెలకొందన్నారు. రైతులు చాల మంది తమ దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినప్పటికి కేంద్రాలు మాత్రం తెరవలేదన్నారు. వచ్చిన దాన్యాన్ని కొనుగోలు ప్రారంబిస్తే మిగతా రైతులు కోత కొచ్చిన పంటలను కోసి దాన్యాన్ని తెచ్చెవారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోల్లను వేగవంతం చేసి దాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారుల ద్వారా పంట నష్టం సమాచారాన్ని తెప్పించుకుని రైతులక తగిన పరిహారం ఇవ్వలన్నారు.

# అకాలం.. ఆతలాకుతలం..!

- -విరిగిన విద్యుత్ స్తంభాలు
- -కేంద్రాల్లో కొట్టుకుపోయిన వరి ధాన్యం
- -రాళ్ల వానలతో నేలరాలిన ధాన్యం గింజలు
- -రాలిన మామిడి కాయలు
- -పంట నష్టం అంచనా వేయని అధికారులు
- -పంటల పరిశీలనతో రైతులకు ఊరట కలిగేనా

కోనరావుపేట,ప్రభాతవార్త





ఆకాల వానలు రైతాంగాన్ని ఆతలాకుతలం చేసింది. రైతులు ఆరుగాలం శ్రమించి, పండించిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి ప్రకోపానికి గురిఅవుతున్నారు. ఆకాల వానల రూపంలో పంటలన్ని నాశనం చేయడంతో రైతులకు కన్నీళ్లే మిగిల్చాయి. నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు అంచనాలు వేయకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులు మాత్రం పంటల పరిశీలనలు చేసిన రైతులను అదుకునేవారే కరువయ్యారు. గతంలో వరి పంటలు నష్టపోయినప్పటికి పరిహారం కోసం ఇప్పటికి రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ యేడాది సైతం పంటలు నష్టపోయిన రైతులు కూడా ఎదురు చూపులు తప్పడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న కడగండ్ల వానలతో పంటలన్నీ నష్టపోయాయి. బావుసాయిపేట, వట్టిమల్ల, గోవిందరావుపేట, మరిమడ్ల, నిమ్మపల్లి, శివంగాళపల్లిలో ఆకాల వానలతో వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, మామిడి కాయలు సైతం నేలరాలాయి. కోళ్లఫారాలు, పూరి గుడిసెల్లో నివసించే వారికి ఈదురు గాలులకు పూర్తిగా కొట్టుకుపోయాయి. గతంలో కంటే ఈ యేడాది భారీగా పంటలు నష్టపోయాయి. పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికి, అలస్యంగా ప్రారంభం కావడంతో ధాన్యం గింజలు సైతం వానలకు కొట్టుకుపోయాయి. కేంద్రాల్లో వరి కుప్పల పైనా కప్పేందుకు కవర్లు లేకపోవడంతో రైతులు అవస్థలు పడ్డారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు బహిరంగా వాఖ్యలు చేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో సాధ్యం కావడం లేదు. అదేవిధంగా ఈ యేడాది ఆశించినంతగా దిగుబడులు రాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన స్వామి ఏకంగా పంట కాస్త వానలకు ధ్వంసం కావడంతో మనోవేదనకు గురై, గుండెపోటుతో మృతి చెందిన సంఘటన పలువురిని కలిసివేసింది. ప్రతియేటా ప్రకృతి కోపానికి రైతులు నష్టపోకుండా ఉండలేకపోతున్నారు. కానీ నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. కేంద్రానికి తెచ్చిన ధాన్యంను కొనుగోలు చేసేందుకు మిల్లర్లు కోర్రీలు పెట్టడంతో ఆవిధంగా కూడా రైతులు నష్టపోయే పరిస్థితి దాపురించింది. నిలుస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఆకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.




## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో కూడి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేసి సాధించాలని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్జీ 2 జిఎం ఛాంబర్‌లో ఏరియా ముఖ్య అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. ఓసిపి 3 ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో అకాల వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వకీలుపల్లి భూగర్భ గని అధికారులతో సమావేశమై గనికి కేటాయించిన లక్ష్యాలు, అందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఓసిపి 3 సర్వే అధికారి చంద్రమౌళి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, సురేష్‌బాబు, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ కొని ఒకరు మృతి

-నిజామాబాద్ జిల్లా వాసిగా గుర్తింపు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం నిమ్మపల్లి-వట్టిమల్ల క్రాస్‌రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొని ఒకరు మృతి చెందారు. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ మండలం తాటిపల్లికి చెందిన లింగు ఆనందం (50)అనే వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కక్కడే మృతి చెందాడు. నిజామాబాద్ జిల్లా సిరికొండ నుంచి సిరిసిల్ల వైపు సిరిసిల్ల డిపోకు చెందిన ఏపీ28జడ్ 5788 నెంబర్ గల బస్సు వస్తుంది. ఆనందం తన మోటర్ సైకిల్ పై సిరిసిల్ల నుంచి ఇంటికి వెళ్లుతున్నా సమయంలో ప్రమాదవశాత్తు బస్సు ఢీ కొట్టడంతో తీవ్ర గాయలైనా ఆనందం అక్కడిక్కడే మృతి చెందాడు. మృతినికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురులు ఉన్నారు. పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భర్త ఇంటి ముందు భార్య బైఠాయింపు

- -ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు పరారు
- -రెండు రోజులు బైఠాయించిన బాధితురాలు
- -వివాహం చేసుకోని మొహం చాటేసిన భర్త
- -సఖీ కేంద్రానికి తరలించిన పోలీసులు
- -న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడుకోలు

కోనరావుపేట,ప్రభాతవార్త

మూడేళ్లుగా ప్రేమిస్తున్నాని అమ్మాయి వెంటపడి సంప్రదాయ బద్దంగా చర్చిలో రిజిష్టర్ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు రాష్ట్ర రాజధానిలో సజావుగా కాపురం చేసి, ఆరు నెలల క్రితం అమ్మాయి తల్లి గారి ఇంటికి పంపించాడు. అత్తారింటికి కాపురంకు తీసుకవెళ్లాలని భర్త పై ఒత్తిడి చేయడంతో కనిపించకుండా మొహం చాటేశాడు. గత్యంతరం లేక తన కాపురం చక్కదిద్దుకునేందుకు బాధితురాలు తన భర్త ఇంటి ముందు బైఠాయించిన ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు కథనం ప్రకారం.. గంభీరావుపేటకు చెందిన దోసెల లత, నిజామాబాద్ గ్రామానికి చెందిన బావ వరుస అయ్యే సుదమల్ల ప్రవీణ్‌కుమార్‌లు మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ వివాహనికి పెద్దలు అడ్డురావడంతో యేడాది క్రితం నర్మాలలోని చర్చిలో సంప్రదాయ బద్దంగా రిజిష్టర్ వివాహం చేసుకున్నారు. అనంతరం వారి కొత్త కాపురం హైదరాబాదలో ఆరునెలలు సజావుగా సాగింది. లతను తన తల్లిగారి ఇల్లు గంభీరావుపేటలో ప్రవీణ్‌కుమార్ వదిలిపెట్టారు. కాగా పెండ్లి అయిన విషయం తెలుసుకున్న లత కుటుంబ సభ్యులు ప్రవీణ్‌కుమార్ తల్లిదండ్రులతో కలిసి మాట్లాడినప్పటికి ఫలితం లేకుండా పోయింది. పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా, కౌన్సిలింగ్ చేసినప్పటికి ప్రవీణ్‌కుమార్‌లో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో లత కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి మంగళవారం నిజామాబాద్‌లో కులపెద్దలను ఆశ్రయించింది. వారి చెప్పిన వినకపోవడంతో తప్పని పరిస్థితిలో లత తన భర్త ఇంటి ముందు బైఠాయించడంతో అత్తమామ, భర్త ఇంటికి తాళం వేసి పరారయ్యారు. బుధవారం విషయం తెలుసుకున్న పోలీసులు జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ తన భర్త ప్రవీణ్‌కుమార్ కట్నాకానుకలు తెవాలని వేధించే వాడని, తనకు అంతస్థోమత లేకపోవడంతో తనను వదిలించుకోని మరో వివాహనికి సిద్ధమైతున్నట్లు తెలిసిందన్నారు. తనకు న్యాయం చేసి అధికారులు అదుకోవాలని లత వేడుకుంది. కాగా రెండు రోజుల పాట భర్త ఇంటిముందు భార్య బైఠాయించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# వరి రైతుల హరిగోసలు

**- నీటిలో మునిగిన ధాన్యం ఆరబెడుతున్న రైతులు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో వరిపంట వేసిన రైతులు హరిగోసలు పడుతున్నారు. పొద్దంతా ఎండ రాత్రి వాన విచిత్రమైన వాతావరణ పరిస్థితులు రైతులకు కంటి మీద కునుకు లేకఉండా చేస్తున్నాయి. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చేతికి అందివచ్చిన పంట కాస్త నేల పాలైందని రైతులు కన్నీరు మున్నీరవుతుండగా, కోతకోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంనరదాల వద్ద రాశులుగా పోసిన రైతులు ఇంటిల్లిపాది చిన్న పెద్దా అందరూ వడ్లను ఆరబెట్టడానికి, కుప్పనూకడానికి కళ్ళాల వద్దే ఉండి ధాన్యాన్ని కాపాడుకుంటుండగా వర్షం దాటికి నీరు నిలిచి ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం టార్పాలిన్ కవర్లు కూడా అందుబాటులో లేక పరదాలు కిరాయికి తెచ్చుకుంటున్నామని వాపోయారు. వర్షం పడగానే నాయకులు వస్తు పోతున్నారు తప్ప ఈ సీజన్‌లో మొదటి వర్షం కురిసిన నాటి నుండి నేటి వరకు రైతులకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లకు, కొనుగోలు కేంద్రందారులకు రైతులకు మధ్య తూకం విషయంలో సయోధ్య కుదరక కొనుగోలు కేంద్రాలు మొదలైనా ధాన్యం సేకరణ మాత్రం మొదలు కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్ళముందే వర్షార్పణం అవుతుంటే గుండె పగులుతున్న రైతున్న ఇకనేను నా భూమిలో వ్యవసాయం చేయను కౌలుకు ఇస్తాను అనే స్థితికి రైతు దిగజారే పరిస్థితులు నెలకొన్నాయని అన్ని ఉన్న రైతులే ఆగమవుతా ఉంటే కౌలు రైతుల పరిస్థితి ఏంటని రానున్న రోజుల్లో వ్యవసాయం చేయడాన్ని రైతులు ఇష్టపడడం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులనఉ ఆదుకోకపోతే భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కొనుగోలు జాప్యంపై రైతుల వినూత్న నిరసన

**- కొనుగోలు కేంద్రం నుండి ప్రైవేట్ మిల్లుకు ధాన్యం తరలింపు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో అతలాకుతలం అయిన రైతులు ధాన్య కొనుగోలు జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల కిందటే కేంద్రంలో ధాన్యంపోసినప్పటి నుండి ఇప్పటి వరకు కొనుగోల్లు ప్రారంభం కాకపోయేసరికి కేంద్రం నుండి బుధవారం రోజున డైరెక్టుగా ధాన్యాన్ని ట్రాక్టర్లలో ప్రైవేట్ మిల్లుకు తరలించి తుక్కువ ధర అయినప్పటికి అమ్ముకుంటున్నారు. కాకపోతే కనీస మద్దతు ధర కోల్పోతున్నాం కానీ. కేంద్రంలో ధాన్యం పోసినప్పటి నుండి భరించే నరకాన్ని మాత్రం తప్పించుకుంటున్నామని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ రైతులు అంటున్నారు. అకాల వర్షంతో విసిగి వేసారి పోయామని, కేంద్రం దగ్గరికి వచ్చి కనీస ఓదార్పు కూడా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు వర్షం కురుస్తుందో, మొలకలు వచ్చి ధాన్యం మొత్తం కుళ్ళిపోతుందేమోనని భయం భయంగా కేంద్రంలో పడిగాపులు కాసిన మాకు అట్టి అవస్థ తప్పిందని అంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు ఆశపడి మోసపోయామని, నిత్యం కుటుంబం మొత్తం కేంద్రం దగ్గరే ఉండాల్సి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. సకాలంలో కేంద్రాలు ప్రారంభమై, ధాన్యం మిల్లులకు తరలింపు సక్రమంగా జరిగి ఉంటే ఈ తిప్పలు మాకు తప్పేదని రైతులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా సుందరగిరిలో బుధవారం రోజున కొనుగోల్లు ప్రారంభమై కొన్ని ట్రాక్టర్ లోడుల ధాన్యం మాత్రం మిల్లులకు తరలించినట్లు సమాచారం.


# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**సైదాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని వెన్నంపల్లి, సైదాపూర్, వెన్కేపల్లి, ఘనపూర్ గ్రామాలను కరీంనగర్ జిల్లా ట్రైనీ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్ బుధవారం దెబ్బతిన్న పంటలను సందర్శించి పంటల నష్టంను అంచనాతో పాటు నివేదిక పంపించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని కూడా ఆరబోసి వెంటనే కాంట చేసి ఎగుమతి చేయాలని ఐకెపి సహకార సంఘం సిబ్బందికి సూచించారు. అధికారులను తొందరగా కాంట వేసి కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రెడ్డి, వెన్నంపల్లి సొసైటి చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, తహశీల్దార్ బావుసింగ్, వ్యవసాయ అధికారి వైదేహి, రెవెన్యూ సిబ్బంది రంజీత్ రెడ్డి, ఆర్ఐ శరత్, ఐకెపి ఎపిఎం కుమారస్వామి, ఏఈవో రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో జన నివాసాల మధ్య అక్రమ బ్లాస్టింగ్‌లు





**- బీటలు వారుతున్న ఇండ్లు, సిమెంట్ రేకులు**

**- బ్లాస్టింగ్‌లో దెబ్బ తిన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి చీకురాయి క్రాస్ రోడ్డు వరకు గత కొద్ది రోజులుగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో రంగంపల్లి నుంచి చీకురాయి క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 82లక్షల 64వేల రూపాయలు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి 34లక్షల రూపాయలు మంజూరయ్యాయి. గత కొన్ని రోజులుగా సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. మురుగు కాలువ నిర్మాణానికి అడ్డు వస్తున్న బండలను తొలగించేందుకు అక్రమంగా బాంబు బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఇండ్ల మధ్యన బాంబు బ్లాస్టింగ్ చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తే తమకు అధికార అండదండలు ఉన్నాయని కాంట్రాక్టర్ బెదిరిస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డు పక్కన ఉనన్న ఇండ్లను, మరుగుదొడ్లను తొలగిస్తూ కాలువ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. అభివృద్ధి పేరుతో రంగంపల్లి గ్రామంలో విధ్వంసం సృష్టిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## 75 వసంతాల పెద్దబడి వజ్రోత్సవాలలో గొల్లపల్లి రవీందర్‌కు సన్మానం



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బడి ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో " మన పెద్ద బడి వజ్రోత్సవాల " పేరిట ఏప్రిల్ 23నుండి మే 1వ తేదీ వరకు వజ్రోత్సవ సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారిని గుర్తించి జ్ఞాపికతో సన్మానిస్తున్నారు. ఇదే కోవలో చిగురుమామిడికి చెందిన సీనియర్ జానపద కళాకారులు గొల్లపల్లి రవీందర్ గత కొన్నేళ్ళుగా అందిస్తున్న కళాసేవల్ని గుర్తించి సోమవారం రోజున సభా వేదిక సాక్షిగా ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. రాగవర్ధని కళానిలయం పేరిట వందలాది మంది కళాకారులను తయారు చేసిన గొల్లపల్లి రవీందర్ సంగీత నృత్య కళాశాలను స్థాపించి కళను బ్రతికిస్తు, కళామతల్లి ఒడిలో ఎంతో మంది కళాకారులనిను తీర్చిదిద్దుతున్న రవీందర్ అందిస్తున్న సేవల్ని గుర్తించిన వజ్రోత్సవ సంబరాల నిర్వాహకులు సన్మానం చేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అందరిని ఒకే వేదిక మీదకు తీసుకరావడం చాలా సంతోషంగా ఉన్నదని గొల్లపల్లి రవీందర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 8 మంది ఆర్టిజన్లను తొలగిస్తూ సిఎండి ఉత్తర్వులు

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్‌పిడిసిఎల్ కరీంనగర్ సర్కిల్‌లోని హుజురాబాద్ డివిజన్‌లో పనిచేస్తున్న 8 మంది ఆర్టిజన్లను తొలగిస్తూ సంస్థ సీఎండి అన్నమనేని గోపాలరావు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈ వి.గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఆర్టిజన్‌లు సమ్మె నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇప్పటికే ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఆర్టిజన్‌లు సమ్మె చేస్తే ఉద్యోగాలు తొలగిస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే. బి.మహేందర్, కే.సమ్మిరెడ్డి, ఎన్.వెంకటేష్, టి.గట్టయ్య, ఎం.శ్రీనివాస్, పి.రవి, సిహెచ్.తిరుపతయ్య, బి.మలయ్యలు సమ్మెలో పాల్గొన్నందుకు ఉద్యోగం నుండి తొలగించినట్టు ఎస్ఈ వెల్లడించారు. ఆర్టిజన్ల తొలగింపుపై వారి సంఘాల నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

## ప్రతి గింజ కొంటాం.. ప్రతి రైతును ఆదుకుంటాం

**- అకాల వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన - ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**కథలాపూర్, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, ప్రతి గింజను కొంటామని, ప్రతి రైతును ఆదుకుంటామని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మంలంలోని గంబీర్‌పూర్, తా ండ్రియాల గ్రామాల్లో, మేడిపల్లి మండలంలోని గోవిందారాం, వసునూర్, దేశాయిపేట్, మన్నెగూడెంలలో వడగండ్ల వాన, గాలి దుమారంతో నష్టపోయిన పంటలను, కల్లాలను, పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల పోలాలను పరిశీలింయామని, యిది పంట నష్టం కాదని, పంట ధ్వంసమన్నారు. ఒక్కప్పుడు వ్యవసాయ దండగా అనే స్థితి నుండి సన్నకారు. చిన్నకారు రైతులకు రైతుబంధు, రైతుబీమా, వడ్ల కొనుగోలు, సకాలంలో ఎరువుల సరఫరా చేస్తూ వ్యవసాయాన్ని పండగ చేశామన్నారు. ఈ కార క్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉదిగిరి రమ్యఆదిరెడ్డి, గుండారపు సౌజన్య, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### - రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది
### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీనుబాబు

**మంథని - ప్రభాతవార్త:** ఆకాల వర్షంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరిధాన్యం పూర్తిగా తడిసిపోయిందని అనేకచోట్ల ధాన్యం కొట్టుకపోయిందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతులకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. బుధవారం మంథని వ్యవసాయ మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రాన్నిఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలని విపత్కర పరిస్థితుల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో తాలుపేరుతో దోపిడీ చేస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యం కోసం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని కాంటాలు, బార్‌దాన్‌లు, మంచినీటి వసతి మొదలైనవి ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి వారి న్యాయం జరిగేలా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిసిసెల్ నాయకుడు భండారి ప్రసాద్, ఐలి ప్రసాద్, పెంటరి రాజు, గుండా రాజు, తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతులపై చిన్నచూపు

### సిఎం రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
### ప్రతిపక్షాల మాటలు సూచనలుగా స్వీకరించాలి
### చల్‌గల్ మార్కెట్ యార్డును సందర్శించిన
### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత మూడు,నాలుగు రోజులుగా అకాల వర్షాలు,వడగళ్ల వాన భీభాత్సంతో రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పంటలు కాపాడుకోలేక అల్లాడుతుంటే,పార్టీ ప్లీనరి పేరుతో అధికార బిఆర్ఎస్ పార్టీ సంబరాలు నిర్వహించడం సిగ్గు చేటని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్,జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి విమర్శించారు.జగిత్యాల పట్టణంలోని చల్‌గల్ వ్యవసాయ మార్కెట్ యార్డుని బుధవారం సందర్శించి ధాన్యం పరిస్థితి పరిశీలించి,రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ కదిలిస్తే కన్నీటి గాధలే అన్నట్టుగా రైతుల దుస్థితి ఉంటే,ఆదుకోవాల్సిన ప్రభుత్వం,అండగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు పార్టీ సమావేశాలు,ప్లీనరి వేడుకలు,ఆత్మీయ సమావేశాలు పేరా సంబరాల్లో మునిగి తేలుతుండడం దురదృష్టకరమన్నారు.గత నెల గంగాధర పర్యటనలో వచ్చిన సిఎం కెసిఆర్ పంటనష్టపోయిన రైతులను ఆదుకుంటామని,ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి సుమారు నెల రోజులు గడిచిన పైన ఇవ్వలేదని విమర్శించారు.రైతులు ఓ వైపు తడిసి,వరదలకు కొట్టుకుపోయిన ధాన్యంతో,నేల రాలిన మామిడి పంటతో దిక్కుతోచని స్థితిలో మనోధైర్యం కోల్పోయి ఉంటే రైతుల దయనీయ స్థితి బిఆర్ఎస్ నేతలకు కనిపించకోపవడం విచారకరమన్నారు.ఇప్పటికైనా సంబరాలు పక్కనపెట్టి అకాల వర్షాలతో అల్లాడుతూ సతమతమవుతున్న అన్నదాతలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టడంతో పాటుగా కల్లాల్లోకి వెళ్లి రైతుల కన్నీరు తుడవాలని ఆమె సూచించారు.ప్రతిపక్షాల మాటలను విమర్శలుగా కాకుండా విజ్ఞతతో సలహాలు,సూచనలుగా స్వీకరించాలని విజయలక్ష్మి హితవు పలికారు.తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటుగా,పంట నష్టపోయినా రైతులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు అయ్యేలా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతంగానికి అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్‌రావు,నాయకురాలు రజితతో పాటు రైతులు పాల్గొన్నారు.



# రైతులకు అన్నివిధాలుగా అండగా కేసీఆర్ ప్రభుత్వం

### - సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని రూరల్ - ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతులకు అన్నివిధాలుగా కేసిఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు అధైర్యపడవద్దని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని సూర్యపల్లి, కాకర్లపల్లి, గోపాల్‌పూర్ గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాని దెబ్బతిన్న పంటలతో పాటు కొనుగోలు కేంద్రాల్లో తడిసి రంగుమారిన ధాన్యం నష్టతీవ్రతను జడ్పీచైర్మన్ పుట్ట మధు ద్వార ప్రభుత్వానికి నివేదించి రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామన్నారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, రైతు బంధు అద్యక్షుడు ఆకుల కిరణ్, సర్పంచ్‌లు భీముని పుష్ప వెంకటస్వామి, కన్నెబోయిన పద్మ, కెక్కెర్ల సునిత, ఎడ్ల బాపు, ఎంపిటిసి చెరుకుతోట ఓదెలు తదితరులు , సిఈవో మామిడాల ఆశోక్ కుమార్ పాల్గొన్నారు.

**అధైర్యపడకంటి అండగా ఉంటాం: మున్సిపల్ చైర్‌పర్సన్**

ఆకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని పవర్‌హౌజ్‌కాలని, గంగాపురి, శ్రీరాంనగర్, అంగుళూర్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాలు కురుస్తున్నాయని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు వెంటనే నష్టం అంచనా వేయాలన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతులకు ఒక్కరూపాయి కూడా సహాయం చేయలేదు

### - రైతులపై వివక్ష చూపడం బాదాకరం
### - చేతగాని దద్దమ్మ ఎంపి బండి సంజయ్ - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు ఇప్పటి వరకు ఒక్కరూపాయి కూడా సహాయం చేయలేదని తెలంగాణ రాష్ట్రంపై బిజేపి సర్కార్ వివక్షత చూపడం బాదాకరమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట భూపాలపట్నం, చాకుంట, గ్రామాలలో వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను ఓదార్చి మాట్లాడారు.గతనెలలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కనీసం పరామర్శించడం లేదని ఆయన ఒక చేతగాని దద్దమ్మ అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో 9500 రైతులకు ఎనిమిది కోట్ల పదహారు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని త్వరలో రైతుల ఖాతాలో కెసిఆర్ సర్కార్ జమ చేయనుందని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో నష్టపోయిన 4000 మంది రైతులు 3500 ఎకరాలకు మూడు కోట్ల యభై లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలో రైతుల ఖాతాలో జమ అవుతాయని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల పరిధిలో నష్టపోయిన పంటను పరిశీలించి అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించానని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి రైతుకు న్యాయం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతుల కోసం నిర్మించిన రైతు కల్లాల నిధులను 150 కోట్లు కేంద్ర ప్రభుత్వం వాపసు తీసుకుందని దీనికి బండి సంజయ్ సమాధానం చెప్పాలని అన్నారు. జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, భూపాలపట్నం సర్పంచ్ ఏలేటిలావణ్య తిరుపతి రెడ్డి, చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అద్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, నారాయణ గౌడ్, మండల వ్యవసాయ అదికారి వంశీకృష్ణ, ప్రభాకర్ గౌడ్, మారం ఓదేలు, పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ఆత్మ ఆసరా పింఛన్ పైసల్ రికవరీ

### - నిజామాబాద్‌లో ఆసరా పింఛన్‌ల పై విచారణ
### - పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నా అధికారి
### - వార్త కథనానికి స్పందన

**కోనరావుపేట,ప్రభాతవార్త:** అధికారుల నిర్లక్ష్యానికి ఆత్మలకు సైతం ఆసరా పింఛన్ డబ్బులు చేరుతున్నాయి. అర్హులకు మాత్రం పింఛన్‌లు మంజూరు చేయకుండా ఆఫీస్‌ల చుట్టూ తిప్పించుకునే అధికారుల పనితీరు ఎండగడుతూ వార్త దినపత్రికలో సోమవారం ప్రచురితమైనా 'ఆత్మకు ఆసరా పింఛన్' అనే కథనానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ స్పందించారు.ఆయన ఆదేశాల మేరకు కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బుధవారం ఏపీవో పాపారావు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముష్నం రామయ్య మృతి చెందినప్పటికి ఆయన బ్యాంక్ ఖాతాలో ప్రతి నెల పింఛన్ డబ్బులు రూ.2016లు జమా అవుతున్నాయన్నారు. దీంతో అతని బ్యాంక్ ఖాతాను సీజ్ చేసి, అందులో ఉన్న రూ.42,336లను రికవరీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో పది వరకు బీడి కార్మికులు అనర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వాటిని కూడా త్వరలోనే రికవరీ చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో ఇంటింటా సర్వే చేసి,అనర్హుల పింఛన్‌లు వెంటనే తొలగిస్తామన్నారు. నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడం పట్ల పూర్తి నివేధిక కలెక్టర్‌కు అందజేసిన తర్వాత తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కవిత ఉన్నారు.



# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### - విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కోర్కల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్ధతు ధర పొందాలని కోరారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనుకోని పరిస్థితుల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు నష్టం జరిగిందని అని అన్నారు. రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని, నష్టాన్ని అధికారులతో అంచనా వేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాలకిషన్ రావు, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, సర్పంచులు జ్యోతి రమేష్, వరలక్ష్మి స్వామి, విండో డైరెక్టర్లు తిరుమల, శ్యామ్ సుందర్ రెడ్డితో తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**చందుర్తి, ప్రభాతవార్త :**

గత మూడు రోజుల నుండి చందుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో కురుస్తున్న అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి, మర్రిగడ్డ తదితర గ్రామాల్లో నష్టపోయిన పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా



ఆదుకుంటామన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే ప్రకటన చేస్తారని తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం చందుర్తి మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ చిలుక అంజిబాబు, దుమ్ము అంజయ్య, తహసీల్దార్ మహమ్మద్ మజీద్, ఎంపిడివో రవీందర్, నాయకులు బైరగోని రమేష్, దారం బాల్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, ఫ్యాక్స్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**- కాంగ్రెస్ రైతు సెల్ మండల అధ్యక్షులు పర్శరాములు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ రైతులు మండల అధ్యక్షులు పొన్నాల పర్శరాములు అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల



రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, గుర్రాల గణేష్, గోగు తిరుపతి, శ్యామ్, చిలుక శ్రీను ఉన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థికసాయం అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ అనారోగ్యంతో బాధపడుతుండగా యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రవీణ్ కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థికసాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గుండె వ్యాధితో బాధపడుతున్న ప్రవీణ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం చిన్ననాటి మిత్రుడు, క్లాస్మేట్ అయిన ప్రవీణ్‌కు సాయం అందించిన తిరుపతిని గ్రామస్తులు అభినందించారు. ఆయన వెంట సడవేణి లక్ష్మణ్, సొల్ల రమేష్, సొల్ల ఎల్లయ్యలు తదితరులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



**వేములవాడ, ప్రభాతవార్త :**

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షుడు జక్కుల తిరుపతి డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. రూరల్ మండలం ఫాజుల్‌నగర్ గ్రామంతో పాటు తుర్కష్‌నగర్ గ్రామంలో రైతులను పంటనష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంఆయన మాట్లాడుతూ ఫసల్ భీమా పథకాన్ని అమలు చేసినట్లయితే రైతులకు భరోసాగా ఉండేదని రాజకీయాల కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే వారికి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం

**వేములవాడ, ప్రభాతవార్త :**




వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైంపర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన అంశాలపై పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపారు. కౌన్సిలరుల వార్డులలో పలు సమస్యల గురించి చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా అధికారులు వెంటనే సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ పట్టణంలో మున్సిపల్ నుండి చేయబోయే పలు అభివృద్ధి పనులపై పాలకవర్గం సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, పబ్లిక్ హెల్త్ డిఈ తిరుపతి, ఏఈలు నరసింహస్వామి, నర్మద, గౌరవ పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీతకు సత్కారం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న ఈసరి కృష్ణను పోతుగల్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశంగౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి ప్రజాసేవలో తరించి అనేక అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కట్ట బాపురావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందుపట్ల చిన్న అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ఎకరానికి 25 వేలు అందించాలి

**- వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షుడు చొక్కాల రామ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని న్ని వైయస్ఆర్‌సిపి నాయకులు బుధవారం సందర్శించారు. ఈ మేరకు గత వారం రోజులుగా వడగండ్ల వానకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు చొక్కాల రామ్ మాట్లాడుతూ భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. లేనియెడల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, కరుణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కోలాపూర్ ఆనంద్, గజ్జల దేవరాజ్ కుమార్, అనిల్, ప్రశాంత్, తొక్కల శ్రీనివాస్‌రెడ్డి, వంగర అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడవద్దు.. ప్రతి గింజను కొంటాం

**– సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని కస్బే కట్కూర్ గ్రామంలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, ప్రతి గింజను కొంటామన్నారు. కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్మకొని మంచి ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌రావు, ఫ్యాక్స్ డైరెక్టర్ లక్ష్మి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలో అటవీ ప్రాంతం నుండి టేకు కలపను నరికి ట్రాక్టర్‌లో చందుర్తికి తరలిస్తుండగా సెక్షన్ ఆఫీసర్ విజయ, బీట్ ఆఫీసర్ బాలకృష్ణ బుధవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా టేకు దుంగలను నరకడంతో పక్కా సమాచారం మేరకు కలపను సిరిసిల్ల జిల్లా అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ టేకు కలప విలువ 20 వేలు వరకు ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



ఆకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశం మేరకు బుధవారం ఆయన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్‌తో కలసి ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటపొలాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చే సమయంలో ఆకాల వర్షానికి నేలరాలిపోయిందని అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరిధాన ్యం తడిసిపోయిందన్నారు. వీటిపైన వ్యవసాయ అధికారులు తక్షణమే వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపించి నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యానికి ప్రభుత్వమే భాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గని ్న బ్యాగుల కొరత లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. రైతుల ధాన్యం విక్రయించిన వెంటనే వారి అకౌంట్లలో డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరిధాన్యం తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సత్యం, గుండా రాజు, పెంటరి రాజ, ఆకుల శ్రీనివాస్, భండారి ప్రసాద్, పెరుగు తేజ, రంజిత్, గణేష్, ఎరుకల రమేశ్‌బాబు, ఇందారపు అనిల్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు 20 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి

**- ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి 20 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్‌అధ్యక్షుడు ఉస్తెం శ్రీ నివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 40శాతం ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత కల్పించక పోవడం పట్ల అభ్యంతరం వక్తం చేశారు. తమ ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం తమ సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ ప్రజాప్రతినిధులపై వేధింపులు పెరిగాయని, రాజకీయంగా అగణదొక్కాలని చూస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను, ఉన్నత స్థిథతిలో ఉన్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ముదిరాజ్ కులస్తులను బిసి డి కేటగిరి నుంచి తొలగించి బిసి ఎలో చేర్చాలని డిమాండ్ చేశారు. తదుపరి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజేశం ముదిరాజ్‌ను నియమించి, నియామకపు ఉత్తర్వులు అందజేశారు. సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న, జిల్లా అధ్యక్షురాలు బండి రమాదేవి, నాయకులు పిడుగు క్రిష్ణ, ఎర్రం రాజు, కారుపాకల రమేష్, ఎర్రం లక్ష్మణ్, కందుల ఉదయ్ కుమార్, సేగర్ల రమేష్, బండి శ్రీనివాస్, చొప్పరి రాజయ్య, గుండా లక్ష్మణ్, కొలిపాక నర్సయ్య, పసెడ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# దమ్ముంటే వందకోట్లు చేతులు మారినట్లు నిరూపిస్తారా..!

**- తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు**

**- కాంగ్రెస్ నాయకులు**

మంథని - ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకుడు టికెట్ల పంపిణీలో వందకోట్లు తీసుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్న జడ్పీచైర్మన్ పుట్ట మధుకు దమ్ముంటే నిరూపించాలని తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకోవటం బిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో పార్టీ నిర్మాణం కోసం మాట్లాడటం కన్నా తమ నాయుకుని గురించి మాట్లాడుకోవటం సిగ్గుచేటన్నారు. తనకు సంబంధించిన పత్రిక



ద్వార తపుడు వార్తలు రాయిస్తూ దానిని జిరాక్స్ చేయించి ప్రచారం చేయటం వారి దిగ జారుడు తనానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయంలో ఇందిరమ్మ ఇండు ్ల నిర్మించలేదని 200 ఇండ్లు చూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు కేవలం మంథని మండలంలోని నాలుగు గ్రామాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు 200పైగా నిర్మించినవి చూపిస్తామని రాజకీయ సన్యాసం తీసుకోవటానికి సిద్దంగా ఉన్నావా అని వారు ప్రశ్నించారు. బహుజన వ వాదం అంటూ చెప్పుకునే వ్యక్తి బహుజనుల మీద దాడులు చేయించటం ఏమిటన్నారు. ప్రతినిధుల సమావేశంలో బహుజన వ్యక్తి చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతుంటే అతనిపైన దాడి చేయించటం ఎంతవరకు సమంజసమన్నారు. దీనిని నియోజకవర్గ ప్రజలందరు గమని స్తున్నారని వారు అనా ్నరు. రెండు సార్లు ప్రాణబిక్షపెట్టిన దుద్దిళ్ల కుటుంబాన్ని కసాయి కుటుంబం అనటం సిగ్గుచేటన్నారు. న్యాయ వాదుల దంపతులల హత్యలో జైలులో ఉన్నది మీ కుటుంబ సభ్యులు కాదా అని ప్రశ ్నించారు. మంథని నియోజకవర్గలలో అనేక అభివృద్ది కార్యక్రమాలు చేసింది స్వర్గీయ శ్రీపాదరావు, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అని వారు పేర్కొన్నారు. నిత్యం తమ నాయకుని గురించి జపించటం మానుకొని అభివృద్ది గురించి అలోచించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిసిసెల్ నాయకులు గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, తోకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మార్గంతోనే సమాజంలో శాంతి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆధ్యాత్మిక మార్గంతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మాలాధారణ పూర్వ జన్మ సుకృతమని తెలిపారు. బుధవారం స్థానిక జిఎం కాలనీ సంజీవని ఆంజనేయ ఆలయం, శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ దీక్షాపరులకు ఆయన బిక్షను ఏర్పానటు చేశారు. ముందుగా సీతారామంజనేయ స్వామి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హను మాన్ దీక్షాపరులకు బిక్షను ఏర్పాటు చేశారు. మాలాధారణ దారులు ఒక గొప్ప సంకల్పంతో దీక్షను స్వీకరిస్తారని, వారి సంకల్పానికి ఎటువంటి అవాంతరాలు కలగకుండా నెరవే రాలని ఆకాంక్షించారు. దీక్ష తీసు కోవడం వలన భక్తి మార్గంలో పయనించడంతోపాటు స్వార్థపూరిత ధోరణులు తొలగుతాయని, సమాజ శ్రేయస్సు కోసం పాటు పడే భావ కలుగుతుందని అన్నారు. కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు రమణారెడ్డి, కాటారం ఫ్యాక్స్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి, నాయకులు అచ్చవేణు, గుంపుల ఓదెలు యాదవ్, సట్టు శ్రీనివాస్ తదితరులున్నారు.




# వాడవాడలా మేడేను ఘనంగా జరపాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



వాడవాడల మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని, సుల్తానాబాద్ రైస్ మిల్ గుమస్తాలకు మేడే సెలవు ప్రకటించాలని కోరుతూ రైల్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రైస్‌మిల్‌లో పని చేస్తున్న గుమస్తాలు, ఆపరేటర్స్ అందరికి మేడే రోజు సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు రైస్ మిల్ అసోసియేషన్ ఈ సందర్భంగా పేర్కొంది. మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల, సౌకర్యాల కోసం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు పురం హరికిషన్, అధ్యక్షులు మాతంగి రాజమల్లు, నాయకులు జాకీర్, భగవాన్, శంకర్, బాలు, శ్రీధర్, వేగోలపు అనిల్ గౌడ్ తదితరులున్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణం 12వ వార్డు కంచరబావి నుంచి మడేలయ్య గుడి వరకు డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, వార్డు కౌన్సెలర్ సురేష్‌బాబుతో కలిసి బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పనులను 1.80కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని, పెద్దపల్లి అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి కెటిఆర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని రానున్న రోజుల్లో మరింత సుందరీ కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలున్నారు.

# అరుణోదయ జిల్లా నేత కోండ్ర సత్యనారాయణ 2వ వర్ధంతి సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అరుణోదయ జిల్లా నాయకులు కోండ్ర సత్యనారాయణ 2వ వర్ధంతి సభను గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న మాట్లాడుతూ సత్యనారాయణ విద్యార్థి దశ నుంచే పార్టీతో అనుబంధం ఉందని, కార్మికుడిగా వచ్చినప్పుడు మనతోనే ఉన్నాడని, ఎక్కడో బతుకు దెరువు కోసం దుబాయికి పోయినా కూడా మనతోనే ఉన్నాడని, మన పార్టీ రాజకీయాలతోని పెనవేసుకొని ఒక కమిట్మెంట్‌తో పని ఉండి విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ సంస్థలలో పని చేయడం ద్వారా ప్రజలను చైతన్యం చేయవచ్చని భావించి కళా రంగంలో తన ఆట పాటలతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సమర శీల పోరాటాలకు సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తూ కృషి చేశాడని అన్నారు. అరుణోదయ కళాకారులు ఆయన ఆశ లక్ష్యాల సాధన కోసం కొత్త కొత్త కళారూపాలని రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఐ.క్రిష్ణ, ఈ.నరేష్, బానేష్, బాలక్రిష్ణ, కోండ్ర మొగిలి, ఎం.కొమురయ్య, పి.మొండయ్య, శేఖర్, ఐ.సాంబయ్య, బొట్టు రవి కుమార్, కె.మల్లేష్, నర్సింలు, శ్రీకాంత్ తదితరులున్నారు.

# అకాల వర్షాలకు రైతులకు తీవ్ర నష్టం

**- రైతులు అధైర్యపడవద్దు - జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** అకాల వర్షాలకు వరి పంటలు రైతులకు తీవ్ర నష్టం కలిగిందని రైతులు అధైర్యపడవద్దని శంకరపట్నం జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో అకాల వర్షం కురవడంతో ఇప్పలపల్లి గ్రామంలో జడ్పిటిసి, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ.... తెలంగాణలో రైతులకు అండగా ప్రభుత్వం, సిఎం, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉన్నారని, మండలంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శంకరపట్నం మండలంలో పంట నష్టం పై సర్వే చేయడం జరుగుతుందని, పంట నష్టపోయిన రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని, మనోధైర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాచకొండ శ్రీనివాస్, సర్పంచ్ వెంకట రమణా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ అంతం తిరుపతి రెడ్డి, నాయకులు ఉమ్మెంతల సతీష్ రెడ్డి, మోరే శ్రీనివాస్, క్యాదాసి భాస్కర్, కోటి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో వైఎస్సార్ టిపి ఉద్యమాన్ని ఆపలేరు

**- రామగుండం వైఎస్సార్ టిపి ఇన్‌ఛార్జి జిమ్మిబాబు**



**గోదావరిఖని, ప్రభాతవార్త :** నిరుద్యోగుల కోసం వైఎస్సార్ టిపి చేపడుతున్న ఉద్యమాన్ని అరెస్టులతో ఆపలేరని రామగుండం ఇన్‌ఛార్జి జిమ్మిబాబు అన్నారు. బుధవారం హైదరాబాద్ ఇందిరా పార్కులో నిరుద్యోగుల కోసం టీ సేవ నినాదంతో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి మద్దతును ప్రకటిస్తూ పార్టీ చీఫ్ షర్మిలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిస్వాల్ కమిటీ సిఫారస్సు మేరకు 1.91లక్షల ఉద్యోగాలుభర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఖాళీలు భర్తీ చేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ కేసును సిబిఐకి అప్పగించాలని అన్నారు. వైఎస్ షర్మిల పోరాటానికి రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్ధతు లభిస్తుండటంతో తట్టుకోలేని ప్రభుత్వం పోలీసులను రంగంలోకి దింపి అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులకు భయపడే రక్తం షర్మిలది కాదని ఆయన అన్నారు.

## వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ఎమ్మెల్సీ ప్రభుత్వ, విప్**



**వీణవంక, ప్రభాత వార్త:** వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్యపడవద్దని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వడగళ్ళ వానతో దెబ్బతిన్న మండలంలోని కోర్కల్ గ్రామంలో దెబ్బతిన్న పంటలను విప్ పరిశీలించారు. అంతేకాకుండా మండలంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, స్వయంగా సిఎం కేసీఆర్ రైతు నాయకుడు, మీరంతా ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, ఎంపిటిసి స్వరూప సమ్మయ్య, నాయకుడు అంబాల కిరణ్, రామ్ గోపాల్ రెడ్డి, కొండాల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావి ఏర్పాటు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ వారి అత్తగారు కీర్తిశేషులు దార్ల పద్మ జ్ఞాపకార్థ: మంచినీటి బోరుబావిని బుధవారం ఏరాప్టడు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కీర్తన సందీప్ మాట్లాడుతూ మంనరతి కేటిఆర్ రూపకల్పన చేసిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం స్ఫూర్తితో మానవ జీవితంలో నీటియొక్క ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనది కాబట్టి అట్టి నీటి కొరత వల్ల ప్రజలకు సమస్యలు ఉండకూడదని ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోరిక మేరకు తమ స్వంత ఖర్చుతో బోరు వేయించినట్లు తెలిపారు.

## ఏప్రిల్ 30న రేషన్ డీలర్ల ఛలో కరీంనగర్

**- రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలి**

**- జిల్లా కార్యదర్శి మద్దెల నర్సయ్య**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మద్దెల నర్సయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమంలో భాగంగా జాయింట్ యాక్షన్ కమిటి జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం సాధన కోసం ఉమ్మడి కరీంనగర్ 30 ఏప్రిల్ 2023 నా ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశానికి మండలం నుండి అలాగే జిల్లా నుండి ప్రతి ఒక్క డీలర్ రావాలని డీలర్ల సమస్యలపై కార్యాచరణ చేపడతామని డీలర్లు సకాలంలో వచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డీలర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగోని శ్రీనివాస్, ముత్యాలు, ఓదెలు, నాగరాజ్ ఇతర డీలర్లు పాల్గొన్నారు.

## ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి అలాగే భీమరపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సర్పంచులు ఆళ్ళ రాజిరెడ్డి, కలపెల్లి సరిత రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ... రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఉందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర ఒక క్వింటాల్ కు ఏ గ్రేడ్ కు 2060, బి గ్రేడ్‌కు 2040 రూపాయలు పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్, ఉప సర్పంచ్ చదువు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఐలయ్య, వార్డు సభ్యులు సిసి మారెల్లి శ్రీనివాస్, హమాలీ కార్మికులు, రైతులు, కమిటి మెంబర్స్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అత్తమ్మ విజయ చిత్రపటానికి

**నివాళులర్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాజీ జెడ్పి చైర్మన్,మాజీ మంత్రి చొక్కా రావు కూతురు,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సతీమణి రాధిక తల్లి చెన్నాడి విజయ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులర్పించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.

## వైభవంగా నృసింహ నవరాత్రోత్సవాలు ప్రారంభం



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నృసింహ నవరాత్రోత్సవాలను బుధవారం వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు మంగళవాయిద్యాలతో గోదావరి నదికి వెళ్లి పూజలు నిర్వహించి బిందె తీర్థం తీసుకువచ్చారు. అనంతరం స్వస్తి పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, కళష స్థాపన పూజ, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పంచోపనిషత్తులతో అభిషేకం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అలాగే సాయంత్రం వేళల్లో వేద మంత్రాలతో సహస్ర కళష స్థాపన, నవగ్రహ పూజలు, ఆరాధన, నిత్యహోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి బుధవారం సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధీలోని 22 మంది కార్మికులకు గ్లౌజులు, క్యాపులు,షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ తో పాటు కార్యదర్శి గుండేటి రవీందర్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, వార్డు మెంబర్లు నరేష్, మును, పంచాయతీ అధికారులు అంజయ్య, బాబు, శశిధర్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు.. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

**చందుర్తి, ప్రభాతవార్త :**
అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాదుల లాంటివని బండపల్లి సర్పంచ్ న్యాత విజయ జార్జి అన్నారు. బండపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాట ద్వారా సృజనాత్మకత విద్యను అందించడం అభినందనీయమన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల విద్యాభ్యాసానికి తొలిమెట్టు అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, అంగన్వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, గసికంటి రేణుక, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే మండలంలో ఎన్గల్ గ్రామంలో కూడా అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఉపాధ్యాయులు జ్యోతి, రమ పాల్గొన్నారు.



# డాక్టర్ శ్రీధర్‌ను అభినందించిన ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లికి చెందిన ఊట్ల శ్రీధర్ ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగంలో పని చేస్తూ రాజస్థాన్‌లో గల ప్రముఖ జెజెటియు యూనివర్శిటీలో గత ఐదు సంవత్సరాలుగా శాటిలైట్ ఇమేజ్ ఆర్థరైజేషన్ ఫర్ ఛేంజ్ ప్రిడిక్షన్ ఇన్ ఎన్విరాన్మెంట్ విత్ ఏడ్ ఆఫ్ ఎక్స్లెన్సీ సెగ్మెంటేషన్ విత్ స్టాటిస్టికల్ మిషన్ మెథడ్స్ అనే అంశంపై డాక్టర్ జితేందర్ కుమార్, డాక్టర్ తడుపునూరు శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేస్తూ విధానాలను, మెళకువలను తెలుసుకోవడానికి దోహద పడుతుందని, ఈ అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను సమర్పించారు. పలు రాష్ట్రాలలో జరిగిన కాన్ఫరెన్స్‌లలో తమ అంశాన్ని ప్రజెంటేషన్ రూపంలో వివరించాడు. ఈ సందర్భంగా ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తమ ట్రినిటిలో పని చేస్తున్న డాక్టర్ ఊట్ల శ్రీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గణేష్, ఉపాధ్యాయులున్నారు.

## ప్రజల కోసం పవర్ డైరెక్టర్ పాట్లు

### - అర్ధరాత్రి వరకు సిబ్బందితో కలిసి పర్యవేక్షణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో దాదాపు అన్ని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి విద్యుత్‌శాఖ సిబ్బందితో కలిసి హుటాహుటిన సబ్ స్టేషన్ వద్దకు చేరుకొని ఎక్కడెక్కడ బ్రేక్‌డౌన్ అయిందో తెలుసుకొని రాత్రివేళ సిబ్బందితో కలిసి ముస్తాబాద్, మోహినికుంట, మోర్రాయిపల్లి, గూడూరు, నామాపూర్, చిప్పలపల్లి, సమస్య ఉన్న పలు గ్రామాల్లో లైన్ పెట్రోలింగ్‌లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించి కరెంటు తీగలపై విరిగిపడ్డ చెట్లను తొలగింపజేసి కరెంటు సరఫరాకు లైన్ క్లియర్ చేశారు. అర్ధరాత్రి వరకు సిబ్బందితో కలిసి ఉండి మండలంలో పవర్ డైరెక్టర్ ప్రజల కోసం పాట్లు పడి పవర్ సమస్య లేకుండా చేశారని ప్రజలు, నాయకులు ముచ్చటిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## సనుగుల అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం సనుగుల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సృజనాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న విజ్ఞానంతో ప్రాథమిక విద్య ఎంతో సులువుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పిల్లల ఆట, పాట, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనిల్, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆయేషా నస్రీన్, పరిమళ, లక్ష్మి, పుష్పలత, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు నష్టం చేస్తున్న ఇద్దరు సస్పెండ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకి,కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు డిసిసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మాజీ మంత్రి,మంతని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై తప్పుడు ప్రకటనలు,సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరించిన కోరుట్ల నియోజకవర్గానికి చెందిన యండి నజీర్,ఎడ్ల నవీన్‌లను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చే చర్యలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరిధాన్యం కొనుగోలులో మిల్లర్లు సీరియల్ ప్రకారంగా లారీల లోడింగ్,అన్‌లోడింగ్ చేయాలని,కొనుగోలు కేంద్రాలలో తూకం ఆధారంగా కిరాయి చెల్లించాలని,తప్ప తాలు పేరుతో మిల్లర్లు తిప్పి పంపిని ధాన్యంపై కిరాయి నష్టపోతున్నామని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్దుల్ కలీం,ఉపాద్యాక్షులు కొండ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చావుస్,జాయింట్ సెక్రెటరీ వాజీద్,నాయకులు బషీర్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి పిడుగు క్రిష్ణకు సన్మానం



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
తెలంగాణ ముదిరాజ్ సంఘం, మత్స్యకార సహాకర సంఘం అధ్యక్షులు ఉత్తం శ్రీను ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమం సందర్భంగా బిజెపి రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన పిడుగు క్రిష్ణను బుధవారం ఘనంగా సన్మానించారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ముందుండాలని, రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభా పరంగా అధికంగా ఉన్న ముదిరాజ్‌లకు ఎక్కువ సీట్లు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కలవేన రాజేష్, బిసి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిర్రవీణ స్వప్న, కలవేన రాజేశం, ముదిరాజ్ సంఘం రాష్ట్రణ్ణ అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

## బహుజన హక్కుల రక్షణకే డిఎస్పీ ఆవిర్భావం



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
బహుజన హక్కుల రక్షణకే డిఎస్పీ ఆవిర్భావం జరిగిందని జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహారాజ్, కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్లే స్వరాజ్య పాదయాత్ర ఏప్రిల్ 30 నాటికి పూర్తవుతుందని, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బిసి, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకై హైదరాబాద్‌లోని కాన్షిరాం రణ స్థలం, సరూర్ నగర్ క్రీడామైదానం, ఎల్‌బినగర్‌లో చేపట్టనున్న ముగింపు సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ప్రచార ప్రతులను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత్ శక్తి ప్రోగ్రాం జిల్లా నాయకులు ఆవునూరి సతీష్ మహారాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శనిగరం రాము, ఉపాధ్యక్షుడు ఏదుల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి శనిగరం కృష్ణా, క్యాదాసి రమేష్, కండె రవీందర్ మహారాజ్, మంథని మండల ఇన్‌చార్జి మంథని సుధాకర్, బొంతల సుధాకర్, బొంతల రాజేష్, ఇరుగురాల సురేష్ తదితరులున్నారు.

## అచీవర్స్ ఆధిఖ్యత



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాలలో లీడ్, ఐఐటీ, జేఈఈ నీట్ ఫౌండేషన్ విభాగాలలో వార్షిక ఫలితాలలో జాతీయ స్థాయిలో విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. ఆరవతరగతి విద్యార్థులు రిషితారెడ్డి, అఖిరానందన్, రోషిక్, ఏడవ తరగతి విద్యార్థులు ఐశ్వర్య హంసిని, వికాస్, వైష్ణవి, ద్వారక సాయి, ఎనిమిదవ తరగతి విద్యార్థులు సాహితీ, మహశ్రీ, మేఘన, రిషిత, సిరిశ్రీ, సహస్రారెడ్డి, మనస్విని, అనన్య, లాస్య, నక్షత్ర, పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు విజయాలు వారి ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనమని, ఈ విధంగానే రాణిస్తూ భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే డయల్ యువర్ సర్పంచ్

**-- మల్యాల గ్రామ పంచాయతీలో ప్రారంభించిన ఎంపిపి**

**-- ప్రతినెల జీపి సమావేశాల్లో వేదిక**

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

ప్రజలకు అందుబాటులో సమస్యలపై సత్వర పరిష్కారానికి కోసం డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. బుధవారం మల్యాల మేజర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని ఎంపిపి మిట్టపల్లి విమలతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మల్యాల గ్రామ అభివృద్ధికై చేస్తున్న నిరంతర కృషితో పాటు వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కారం చేసేందుకు గాను డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతినెల జరిగే పంచాయతీ సాధారణ సమావేశం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి సత్వరమే సమస్యలకు పరిష్కారం లభించేందుకు పాలకవర్గం సమక్షంలోనే సమస్యలపై విశ్లేషించడానికి వీలుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు సర్పంచ్ సుదర్శన్ తెలిపారు. గ్రామంలో ఇప్పటికే అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి గ్రామ ప్రజల సమస్యలను కూడా పరిగణలోకి తీసుకోవడానికి వీలుగా డయల్ యువర్ సర్పంచ్ 0872471555 కి కాల్ చేసి తమ సమస్యలను తెలుపుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ సుదర్శన్ తెలిపారు. కాగా బుధవారం జరిగిన డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా 11 మంది ఫోన్ లో తమ సమస్యలను సర్పంచ్ కు వివరించారు. ఈ సందర్భంగా వారికి తగు పరిష్కారం జరిగేందుకు కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల పంచాయతీ కార్యదర్శి రవీందర్ తో పాటు ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## దళిత బంధుతో దళితులు ధనవంతులుగా ఎదగాలి

**-- మున్సిపల్ కౌన్సిలర్ దేశిని రాధ - సదానందం**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకొని ధనవంతులుగా



ఎదగాలని జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ - సదానందం అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 20వ వార్డులో దళిత బంధు లబ్ధిదారులకు దళిత బంధు కార్డులు బుధవారం వార్డు కౌన్సిలర్ దేశిని రాధ సదానందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందజేసిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ప్రతి దళిత కుటుంబం సిఎం కేసీఆర్ కు అండగా నిలిచి ఆయన రుణం తీర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబి భాగ్యలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

<u>శంకరపట్నం, ప్రభాత వార్త:</u>

శంకరపట్నం మండలం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం చలివేంద్రాన్ని జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ..... తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక చొరవ తీసుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు వేసవి తాపాన్ని తీర్చడం అభినందనీయమని అన్నారు. మండల ప్రజలకు తహశీల్దార్ శ్రీనివాస్ రావు సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ లేనిన్ వత్సల్ టోప్పో, తహశీల్దార్ శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, నాయకులు బుద్ధార్థి సంపత్, బొజ్జ కోటి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ ధర్నా

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

తిమ్మాపూర్ స్టేజ్ వద్ద టిపిసిసి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డుకు అడ్డంగా



రైతులకు మద్దతు ధర చెల్లించాలని, పంట నష్టపరిహారం వీలైనంత తొందరలో చెల్లించాలి అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించడం జరిగింది. కొద్ది సేపటికే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో సమాచారం అందుకున్న ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరకుని ధర్నా కార్యక్రమాన్ని విరమింపజేసి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఇంచార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారం, మద్దతు ధర చెల్లించడంలో పూర్తిగా విఫలమయింది. రైతు లేనిదే రాజ్యం లేదు అలాంటిది ఈ ప్రభుత్వం రైతు కంట్లో కారం కొట్టినట్లు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ రాజేశ్వరి

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి పరిశీలించారు. అనంతరం రైతులతో కొనుగోలు ప్రక్రియ గురించి మాట్లాడి ఆరాతీశారు. అకాల వర్షాలతో వడ్లు తడిసినయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఎమ్మార్వో బండి రాజేశ్వరి రైతులకు ఆధైర్య పడవద్దని, కొనుగోలు వెనువెంటనే జరుగుతాయని భరోసా కల్పించారు. కొనుగోలు వెనువెంటనే జరగాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొంటుందని ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీకు ప్రభుత్వం అధికారులు అండగా ఉంటారని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ఐ తిరుపతి పాల్గొన్నారు.



## రైతుకు ఎంత కష్టం

**-- ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే**

**-- కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

అకాల వర్షాలు, గాలి భీభత్సం వల్ల రైతులకు ఎంత కష్టం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని జమ్మికుంట



పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... అప్పులు చేసి పెట్టుబడి పెడితే తీరా పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల వాన వచ్చి మా బతుకులను నాశనం చేసిందని రైతులు రేణుక ముందు భోరున విలపించారు. వరుసగా మూడు రోజులు కురిసిన వడగళ్ళ వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగజేసిందని అన్నారు. చేతికొచ్చిన పంట నేల పాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడగళ్ళ వాన కారణంగా దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధిత పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విద్యుత్‌షాక్ తో మేక మృతి

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

మండలంలోని చిన్నఓదాల గ్రామానికి చెందిన మోతుకు సమ్మయ్యకు చెందిన మేక బుధవారం మేత మేస్తూ విద్యుత్ వైరుకు తగలటంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందింది. రూ. 10వేల విలువ చేసే మేక విద్యుత్‌షాక్‌తో మృతిచెందటంతో భాదితుడు తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## అకాల వర్షానికి అపార నష్టం

**- అధికారుల ప్రాథమిక అంచనా మేరకు 600 ఎకరాల్లో పంట నష్టం**

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

ఆరుగాలం కష్టపడి పండించిన పంట రైతు కళ్లముందే కొట్టుకపోవటంతో రైతులు ఆవేదనతో తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మంగళవారం రాత్రి మండలంలో గాలివాన భీభత్సంతో చేతికి వచ్చే వరిపంటపొలాలు నేలరాలిపోయాయి, అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం నీటిపాలైపోయింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కాగా బుధవారం మండలంలోని గాలివానతో దెబ్బతిన్న పంటపొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని స్వర్లపల్లి, మల్లారం, గుంజపడుగు, దుబ్బపల్లి, విలోచవరం, మంథని, ఖానాపూర్, గోపాల్‌పూర్ గ్రామాల్లో దెబ్బతిన్న పంటపొలాలను వారు పరిశీలించారు. కాగా మండలంలో ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు 600 ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అదికారులు శివ, సుధీర్, మధూకర్, స్రవంతి, మాళవిక, మురళి పాల్గొన్నారు.



## అన్నదాతకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది

**- రైతుకు ఎకరానికి యాబైవేలు ఇవ్వాలి**

**- కరువు మండలాలుగా ప్రకటించాలి**

**- కొనగోలు కేంద్రంలో దాన్యం కొనే దిక్కు లేదు**

**- టిడిపి నియోజక వర్గం ఇంచార్జీ జంగం అంజయ్య**

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

అన్నదాతకు అకాల వడగండ్ల వర్షం వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొని రైతన్న గుండెలు అవిసేలా రోదిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య అన్నారు. ఈ మేరకు మండల నియోజక వర్గంలోని పలు గ్రామాలలో ఆకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంట పోలాలను కరీంనగర్ పార్లమెంట్ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగాఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరానికి యాబై వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమి లేదని కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనే దిక్కు లేదనిఅన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తమ బృందం పరిశీలించిందని కొనుగోలు చేసేవారు అక్కడ లేరని అన్నారు.20 రోజుల నుండి ఒక క్వింటాల్ దాన్యం కూడా తూకం వేసిన పాపన పోలేదని అన్నారు. తడిసిన ధాన్యాన్ని రంగు మారిన దాన్యానికి రైతులను ఇబ్బంది పెట్టకుండా మద్దతు ధర చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామేర సత్యం, గంగాదర, రామడుగు, చొప్పదండి, మండలాల అద్యక్షులు మల్కాపురం రాజేశంగౌడ్, అమిరిశెట్టి సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒరుగల తిరుపతి, లక్ష్మినర్సయ్య, పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు.



## నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేలు ఇవ్వాలి

**- కాంగ్రెస్ ఆందోళనతో దిగివచ్చిన అధికార యంత్రాంగం**

**- కాంగ్రెస్ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

ఆరుకాలం శ్రమించే అన్నదాత పూర్తి స్థాయిలో నష్టపోయారని వడగండ్ల వానకు నష్టపోయిన రైతన్నలకు ఎకరానికి యాబైవేల నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా నిలిచి ఆందోళన చెపట్టడంతోనే అధికార యంత్రంగం దిగివచ్చి సర్వే చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అరుకాలం శ్రమించే అన్నదాత కన్నీటి పర్యంతం అయితే బిఆర్ఎస్ నాయకులు ప్లీనరీల పేరుతో జల్సాలు చేయడం సరికాదనిఅన్నారు. రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే తక్షణమే యాబైవేల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మామిడి, వరిపంట, మొక్కజొన్న, కూరగాయల పంటలకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. లేకుంటే ప్రభుత్వ కార్యాకలాపాలు స్తంబింపజేస్తామని హెచ్చరించారు.



## ప్రైవేటుకు దీటుగాఅంగన్‌వాడిల విద్య బోదన

**-అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి**

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

అంగన్‌వాడి కేంద్రాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా క్షేత్రస్థాయిలలో విద్యబోదన అందిస్తున్నామని అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో ఫ్రీ స్కూల్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించగా వారు పాల్గోని మాట్లాడారు. అంగన్‌వాడీలలో పిల్లలకు ఆట పాటలతో పాటు విద్యను అందిస్తున్నారని పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి దోహద పడుతున్నాయని అన్నారు. అంగన్‌వాడిలలో చిన్న పిల్లల మానసిక సామర్థ్యాన్ని ఆర్థం చేసుకుని వారిలో ఎదుగుదల వచ్చేందుకు ఆట పాటలతో విద్యభిరుచులు నేర్పిస్తున్నామని అంగన్‌వాడి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలతో పాటు గర్బవతులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ సం ర్బంగా పలువురు పిల్లలకు తల్లిదండ్రులకు పలు ఎదుగుదల విషయాలలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయులు సరోజన, ఎల్లమ్మ, శశిరేఖ, పలువురు ఆయాలు పాల్గోన్నారు.



## తాళ్లపల్లి చత్రపతికి విశిష్ట పురస్కారం ప్రధానం

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ పుస్తక రచయిత సిని పాటల రచయిత తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాద్యాక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్‌కు హైద్రాబాద్‌లోని సినిమా చిత్రమండలి సమావేశ మందిరంలో విశిష్ట పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ మేరకు బల్లెం వేణుమాదవ్ ఆర్ట్ థియెటర్ సాహితి, సాంస్కృతిక, ఆద్యాత్మిక సంఘ సేవా సంస్థ ఆద్వర్యంలో 2023 సంవత్సరానికి గాను ఆయన రచనలకు అందించిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి విశిష్ట పురస్కారానికి ఎంపిక చేయగా తెలుగు సిని రచయితల సంఘం అద్యక్షులు డా. పరుచూరి గోపాలకృష్ణ ఆవార్డును ప్రధానం చేశారు. చత్రపతి రాసిన పలు రచనలు సమాజానికి ఉపయుక్తంగా ఉన్నాయని ఆయన రచన రంగంలో అందించిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈసందర్బంగా తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ వేదింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన బొడిగె శంబయ్య ఆత్మహత్య కేసులో కేంద్ర సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ గోపికృష్ణ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. ఈ నెల 21 న మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో మృతుడు బొడిగె శంబయ్య ఆలియాస్ శ్యాం సెంట్రల్ సిఐ గోపికృష్ణకు 20 గుంటల స్థలాన్ని కొనిపిచ్చారు. అదేస్థలాన్ని శంబయ్య కొనుగోలు చేయాలని ఆదనంగా పది లక్షలు ఇవ్వాలని సిఐ రియల్ ఎస్టేట్ వ్యాపారి శంబయ్యపై ఒత్తిడి తేవడంతో ఆయన ఈనెల 21న ఆయన ఇంట్లో ఉరివేసుకునిఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందే. అప్పటి నుండి గోపికృష్ణ పరారిలో ఉన్నారు. ఈ నెల 26న చొప్పదండి పోలీస్‌స్టేషన్‌లో సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ గోపికృష్ణ లోంగిపోవడంతో ఆయనను విచారించి రిమాండ్‌కు పంపికోర్టులో హాజరు పర్చినట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.

## బిజెపిలో చేరిన అడవిసోమన్‌పల్లి గ్రామస్థులు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

మండంలోని అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులోని బిజెపి



కార్యలయంలో వారికి పార్టీకండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలు మార్పుకోరుకుంటున్నారని మంథనిలో 40సంవత్సరాలు కాంగ్రెస్, 9సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలు పాలించిన ఈ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధి జరుగలేదన్నారు. ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మంథనితో పాటు రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయటం ఖాయన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల ఇంఛార్జి వీరబోయిన రాజేందర్, సీనియర్ నాయకులు భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, చెరుకుతోట సురేశ్, బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చేతిని కొల్పోయిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన విద్యార్థులు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేతిని కోల్పోయిన విద్యార్థికి కాకతీయ




హైస్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు చేయూతనిందించారు. పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో బుధవారం జరిగి తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులకు వార్షిక పరీక్ష ఫలితాలను అందించారు. ఈ సందర్బంగా పాల్గొన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇటీవల ఇదే స్కూల్ కు చెందిన విద్యార్థి రోడ్డు ప్రమాదంలో చేతిని పోగొట్టుకోవటంతో అతనికి రూ.22,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాలి వానకు నేల కూలిన విద్యుత్ స్థంబాలు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

మంథని మండలంలో మంగళవారం రాత్రి గాలివాన భీభత్సానికి పలు చోట్ల విద్యుత్ స్థంబాలు నేలకూలాయి. నాగారం సబ్‌స్టేషన్ పరిదిలో పలు చోట్ల విద్యుత్ స్థంబాలు నేలకూలిపోవటంతో విద్యుత్ ఏఇ మల్లయ్య ఆధ్వర్యంలో యుద్దప్రాతిపదికన వాటిని మరమ్మత్తులు చేశారు. అనేక చోట్ల విద్యుత్ వైర్లు కూడ తెగిపోవటంతో ఎక్కడ ఎవరికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్ అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేయించి విద్యుత్‌ను పునరుద్దరించారు.



# రైతులు అధైర్య పడవద్దు



- ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- వెంటనే సర్వేను నిర్వహించి పంట నష్ట తీవ్రతను ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం
- అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రైతులు ఎవరు అధైర్య పడవద్దని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విదాలుగా అండగా ఉంటుందని తడిసిన ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. జిల్లాలో అకాల వర్షాల వల్ల జరిగిన పంటనష్టంపై బుదవారం వ్యవసాయ, పౌర సరఫరాలు, ఉద్యానవన శాఖలు, రెవెన్యూ శాఖ సంబందిత అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట కోతకు వచ్చిన సమయంలో జిల్లాలో భారీ వర్షాలు, వడగళ్ల వానలతో పంటను నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని నష్టపోయిన రైతులకు పంట నష్టాన్ని ఇప్పించేందుకు నివేదికను సిద్ధం చేయించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పంటనష్టం గురించి వ్యవసాయ, ఉద్యానవన అధికారులను అడిగి తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్ట నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంత క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న దాన్యంను టార్పలిన్‌లతో కప్పి పెట్టలన్నారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఆలస్యం చేయకుండ యుద్ద ప్రాతిపదికన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, ఎన్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓలు శ్రీనివాసరావు, పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రణదీర్ రెడ్డి, ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు, వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.30వేలు పరిహారం అందించి ఆదుకోవాలి
- ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.10వేలు పంట నష్టపరిహారం తక్షణం అందించాలి
- రైతుల గోస బిఆర్ఎస్‌కి కనిపించడం లేదు
- రైతు కన్నీరు పెడుతుంటే ఆత్మీయ సమ్మేళనం పేరిట బిఆర్ఎస్ చిందులు వేయడం సిగ్గుచేటు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంట నష్టపోయిన అనేక రైతులందరికీ పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఎదుట బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సంభవించిన అకాల వర్షాలు, వడగండ్ల వానతో చాలా ప్రాంతాల్లో వరి పంట, మామిడి తోటలు, మిర్చి, కరబూజ, వివిధ రకాల కూరగాయల తోటలకు తీవ్రంగా నష్టం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం రైతులు కష్టించి పండించిన పంట నేడు చేతికిచ్చే సమయంలో అకాల వర్షం, వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రావడం విచారకరమన్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితితో రైతులు దు:ఖపడుతూ ఆందోళన చెందుతుంటే, రైతు గోస తమకు పట్టదు అన్నట్లు బిఆర్ఎస్ వ్యవహరిస్తుందన్నారు. పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు భరోసా కల్పించేంది పోయి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని చిందులు వేయడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకృతి వైపరాత్యాలలో అన్నదాత నష్టపోతుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమాన్నరు. పంటల నష్ట విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి జిల్లాలోని రామడుగు ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో రైతులను ఆదుకోవడానికి కంటి తుడుపు చర్యగా ఎకరానికి రూ.10వేలు చెల్లిస్తామని ప్రకటించిన నేటికీ ఆ పరిహారం రైతులకు అందించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా కేంద్రం ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఫసల్ భీమా యోజన పథకం తీసుకువచ్చిందనీ, ఈ పథకం దేశంలోని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కరాణంగా ఇలాంటి ప్రకృతి వైపరీత్యా పరిస్థితుల్లో ఫసల్ బీమా యోజన పథకం అన్ని రకాల పంటలకు బీమా రక్షణ కల్పిస్తూ, రైతాంగానికి ఆసరాగా, అండగా నిలిచిందన్నారు. కానీ రాష్ట్రంలో ఈ పథకం అమలు కాకుండా కేసీఆర్ ప్రభుత్వం మోకాలు అడ్డడంతో రైతులు ఆర్ధికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. అందుకే అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేసీఆర్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో నష్టపోయిన పంటలపై సమగ్ర సర్వే చేయించి, పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి రూ.30వేలు తక్షణ పరిహారం అందించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన పంట నష్టపరిహారం రూ.10వేల తక్షణం అందించాలని బీజేపీ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చేవూరి సత్యం, జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్, చంద్ర జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణరెడ్డి, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దుర్శెట్టి సంపత్, జాడి బాల్‌రెడ్డి, అన్నాడి రాజిరెడ్డి, సోమిరెడ్డి వేణు, బండ రమణారెడ్డి, మాడ గౌతం రెడ్డి, పెరుక శ్రావణ్, ముత్యాల జగన్ రెడ్డి, గడ్డం నాగరాజు, పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, నరహరి లక్ష్మారెడ్డి, ఆవుదుర్తి శ్రీనివాస్, ఆదిరెడ్డి, జీడి మల్లేష్, దొడ్డి లక్ష్మీనారాయణ, ఏనుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయాలపై అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులకు సంబంధించిన పెండింగ్ కేసుల వివరాలు, ఏరియాకు సంబంధించిన ప్రమోషన్స్, ట్రాన్స్ ఫర్, విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు సంబంధించిన కౌన్సెలింగ్ వివరాలు, సిఎంపిఎఫ్ నామినేషన్స్, టర్మిల్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాలు, క్వార్టర్ అలాట్‌మెంట్ తదితర విషయాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జిఎం బానోతు సైదులు, పర్సనల్ డిజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, నరేన్ చక్రవర్తి, కందగడ్ల శ్రీనివాస్, సంక్షేమాధికారులు హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, గణేష్, రవీందర్ తదితరులున్నారు.



## బీరప్ప ఉత్సవాలలో పూజలు చేసిన మంత్రి ఈశ్వర్



**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని బతికపల్లి గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన మంత్రి ఈశ్వర్‌కు అలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణరావు, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్‌లు కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, ఉప్పులంచ లక్ష్మన్, రాజేశ్వర్ రావు, రాకేష్, అందె వెంకటేశం, వెల్మ సత్యనారయణ రెడ్డి, షేక్ షఖీల్, రాజశేఖర్ గౌడ్, మడిగల తిరుపతి, క్యాస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారమన్‌ను బిజెపి రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్ కలిశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గుల్బర్గా సౌత్ నియోజక వర్గంకు వచ్చారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ పాటిల్ తరుపున ప్రచారంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు గుల్బర్గా సౌత్ ఎన్నికల ప్రచార ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్ పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. గుల్బర్గా సౌత్ ఎన్నికలపై రిపోర్టును అందజేశారు. అనంతరం కేంద్రం మంత్రితో కలిసి రెండు బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

## నేత్ర శ్త్రస చికిత్సలు త్వరగా ప్రారంభించాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ రాములను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశించారు.జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం (మాతా శిశు) పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలకి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని,నేత్ర శస్త్ర చికిత్సలు త్వరగా ప్రారంభించాలని వైద్యులను ఆదేశించారు.గైనిక్ విభాగంలో ప్రసూతులకు సంబంధించిన సౌకర్యాలనుయ పరిశీలించి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సుపరిండెంట్ రాములు,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

